మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 199
పేజీలు : 3

మంగళవారం 17 ఫిబ్రవరి, 2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in


ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## కెమికల్ ఫ్యాక్టరీ అగ్నిప్రమాదంపై..
# ప్రధాని దిగ్భ్రాంతి



**టిమీడియా, ఫిబ్రవరి16,న్యూఢిల్లీ:** రాజస్థాన్‌లోని భివాడి పట్టణంలోని ఒక రసాయన కర్మాగారంలో జరిగిన అగ్ని ప్రమాదంలో ఫ్యాక్టరీ కార్మికులు మరణించడం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోమవారం సంతాపం వ్యక్తం చేశారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. రాజస్థాన్‌లోని భివాడిలో జరిగిన అగ్ని ప్రమాదం విషాదకరమైనది, తీవ్ర బాధాకరం అని ప్రధాని కార్యాలయం మోడీని ఉటంకిస్తూ ఎక్స్ లో పేర్కొంది. "తమ ప్రియమైన వారిని కోల్పోయిన వారికి నా సంతాపం. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను" అని ప్రధాన మంత్రి పేర్కొన్నారు.రాజస్థాన్‌లోని ఖుష్ఖేరా-కరోలి పారిశ్రామిక ప్రాంతంలోని భివాడిలోని ఒక రసాయన కర్మాగారంలో సోమవారం భారీ అగ్నిప్రమాదం సంభవించి ఏడుగురు మృతి చెందగా, ఇద్దరు చిక్కుకున్నట్లు సమాచారం. అదనపు జిల్లా మేజిస్ట్రేట్ సుమితా మిశ్రా మాట్లాడుతూ, "లోపల తొమ్మిది మంది చిక్కుకున్నారు. ఇప్పటివరకు ఏడు మృతదేహాలను బయటకు తీశారు" అని ఆమె చెప్పారు, మిగిలిన ఇద్దరిని రక్షించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.

## మున్సిపాలిటీలో...
# ఎన్నిక పూర్తి




- **84 స్థానాల్లో కాంగ్రెస్ హవా**
- **మరో 11 మున్సిపాలిటీల్లో చైర్మన్ల ఎన్నిక వాయిదా**

**టిమీడియా, ఫిబ్రవరి16, హైదరాబాద్ బ్యూరో:** పురపీఠాలపై కాంగ్రెస్ జెండా రెపరెపలాడింది. 116 మున్సిపాలిటీల్లో 11చోట్ల చైర్మన్, డిప్యూటీ చైర్మన్ ఎన్నికలు వాయిదా పడగా 84 చోట్ల పీఠాల్ని కైవసం చేసుకుంది. పూర్తి ఆధిక్యం ఉన్న పట్టణాల్లో ఏకపక్షంగా పురపాలికల్ని చేజిక్కించుకోగా బలం లేనిచోట ఎంఐఎం, ఇండిపెండెంట్లు, ఎక్స్‌అఫిషియో అస్త్రంతో మున్సిపాలిటీలను తమ ఖాతాలో వేసుకుంది. బీఆర్ఎస్ 17 పురపాలికల్ని దక్కించుకోగా బీజేపీ నారాయణపేట మున్సిపాలిటీతో సరిపెట్టుకుంది. బీజేపీ మినహా ప్రధాన పార్టీల మద్దతుతో భైంసా, ఆదిలాబాద్ పీఠాల్ని ఇండిపెండెంట్లు కైవసం చేసుకున్నారు. పార్టీల ఎత్తుకు పైఎత్తులతో అనేక మున్సిపాలిటీల్లో నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి.మున్సిపల్ ఛైర్?పర్సన్? ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హవా : పురపాలక ఎన్నికల ఫలితాల్లో మెజార్టీ వార్డుల్ని కైవసం చేసుకుని సత్తా చాటిన కాంగ్రెస్ ఛైర్‌పర్సన్, డిప్యూటీ ఛైర్‌పర్సన్ ఎన్నికలోనూ హవా కొనసాగించింది. 116 మున్సిపాలిటీలకు గానూ 11 పురపాలికల్లో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికలు వాయిదా పడగా మిగిలిన వాటిలో 84 పీఠాల్ని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ఎంఐఎం, ఎక్స్‌అఫిషియో ఓటు సహా స్వతంత్రుల బలంతో పట్టణాలపై కాంగ్రెస్ జెండా ఎగురవేసింది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో తిరుమలగిరి మినహా అన్ని పురపీఠాల్ని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 14 పురపాలికల్ని హస్తగతం చేసుకుంది.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 10 మున్సిపాలిటీల్ని దక్కించుకుంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 5 మున్సిపాలిటీల్ని చేజిక్కుంది. 2చోట్ల కాంగ్రెస్ కూటమి విజయం సాధించింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏడింటికి ఏడు మున్సిపాలిటీల్ని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ఉమ్మడి మెదక్ జిల్లాలో 9 పురపాలికల్ని దక్కించుకుంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 9 మున్సిపాలిటీలు దక్కించుకుంది. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో 10 పురపీఠాల్ని చేజిక్కుంచుకుంది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఏడింటికి ఏడు పురపాలికల్ని కైవసం చేసుకుంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఆరింటిలో పాగా వేసింది.17 మున్సిపాలను దక్కించుకున్న బీఆర్ఎస్ : బీఆర్ఎస్ 17 పుర పీఠాల్ని దక్కించుకుంది. గడ్డపోతారం, గుమ్మడిదల, ఇస్నాపూర్, జిన్నారం, అలంపూర్, అయిజ, మూడు చింతలపల్లి, ఎల్లంపేట, దుబ్బాక, రాయికల్, ఆసిఫాబాద్, తిరుమలగిరి, గజ్వేల్, చేర్యాల, జమ్మికుంట, సిరిసిల్ల, తూప్రాన్ పురపాలికల్లో గులాబీ జెండా ఎగురవేసింది. బీజేపీ నారాయణపేట మున్సిపాలిటీని దక్కించుకోగా ఆలిండియా ఫార్వార్డ్ బ్లాక్ వడ్డేపల్లి మున్సిపాలిటీని చేజిక్కుంచుకుంది. పార్టీల మద్దతుతో భైంసా, ఆదిలాబాద్ పురపాలికను స్వతంత్రులు కైవసం చేసుకున్నారు. అంతకుముందు పాలకవర్గాలు కొలువుదీరడంతో కౌన్సిలర్లు, ఛైర్‌పర్సన్‌లు ప్రమాణ స్వీకారం చేశారు.నాటకీయ పరిణామాల మధ్య ఇల్లందు, సుల్తానాబాద్, ఇబ్రహీంపట్నం, కాగజ్‌నగర్, కేతనపల్లి, ఖానాపూర్, జహీరాబాద్, ఇంద్రేశం, డోర్నకల్, జనగామ, తొర్రూరు పురపాలికల్లో ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్ ఎన్నిక వాయిదా పడింది. తొర్రూరు మున్సిపల్ కార్యాలయం వద్ద కాంగ్రెస్, బీఆర్ఎస్ వర్గాల తోపులాట జరిగింది. దీంతో పోలీసులు ఇరువర్గాల నేతలను అడ్డుకున్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి పీఏపై కాంగ్రెస్ శ్రేణులు దాడి చేయడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలో మున్సిపాలిటీ వద్ద పోటాపోటీగా నినాదాలు చేశారు.సిరిసిల్ల మున్సిపల్ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో రసాభాస నెలకొంది. సిరిసిల్ల వైస్‌ఛైర్మన్‌గా బుర్రా నారాయణ పేరును మాజీ మంత్రి కేటీఆర్ ప్రకటించారు. సీల్డ్ కవర్‌లో బుర్రా నారాయణ పేరు లేకపోవడంతో బీఆర్ఎస్ శ్రేణుల ఆగ్రహానికి గ౦ ు ర ౦ య్ న్ ర ౦ ు . సీల్డ్?కవర్?లో ఛైర్మన్‌గా కళాచక్రపాణి, వైస్‌ఛైర్మన్‌గా సందీప్ పేర్లు ఉన్నట్లు సమాచారం అందడంతో శ్రేణులు ఆందోళనకు దిగాయి. 11 మున్సిపాలిటీలు వాయిదా : పలు కారణాల వల్ల ఈరోజు 11 మున్సిపాలిటీల్లో మున్సిపల్ ఛైర్మన్, వైస్? ఛైర్మన్?ల ఎన్నిక వాయిదా పడింది. ఇందులో ఇల్లందు, సుల్తానాబాద్, ఇబ్రహీంపట్నం, కాగజ్‌నగర్, క్యాతనపల్లి, ఖానాపూర్, జహీరాబాద్, ఇంద్రేశం, డోర్నకల్, జనగామ, తొర్రూరు పట్టణాలు ఉన్నాయి. పలుచోట్ల స్వల్ప ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి.



## ఎస్సీ గురుకులాల్లో హెల్త్ కమాండ్ కంట్రోల్ సెంటర్..
### -ఫుడ్ పాయిజన్, ఇతర ఘటనలకు చెక్

టిమీడియా, ఫిబ్రవరి16, హైదరాబాద్ బ్యూరో:హెల్త్ పై ఎస్సీ గురుకుల సొసైటీ ఫోకస్‌ఉదయం 6 గంటలకల్లా సిక్ స్టూడెంట్స్ పోర్టల్ లో వివరాలుహైదరాబాద్, వెలుగు: ఎస్సీ గురుకులాల్లో చదువుతున్న స్టూడెంట్స్ పై గురుకుల సొసైటీ ఫోకస్ పెట్టింది. ఇందులో భాగంగా ఎస్సీ గురుకుల సొసైటీ హెడ్ ఆఫీస్ లో హెల్త్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ఉన్నతాధికారులు ఏర్పాటు చేశారు. రాష్ట్రంలోని ఎస్సీ గురుకుల సొసైటీ పరిధిలో 264 స్కూళ్లు, ఇంటర్, డిగ్రీ కాలేజీలు ఉన్నాయి. ఇందులో సుమారు లక్షన్నర మంది స్టూడెంట్లు చదువుతున్నారు.గురుకులాల్లో ఫుడ్ పాయిజన్, పాము, తేలుకాటు, ఇతర సంఘటనలు నిత్యం జరుగుతున్నాయి. ఇలాంటి ప్రమాదాలను తగ్గించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఇందులో భాగంగా ఇటీవల సొసైటీ పరిధిలో హెల్త్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేశారు. ఈ కమాండ్ కంట్రోల్ జాయింట్ సెక్రటరీ ఆధ్వర్యంలో రన్ అవుతుండగా ఇందులో అడిషనల్ సెక్రటరీ, ఇద్దరు డాక్టర్లు, ఇద్దరు హెల్త్ సూపర్ వైజర్లు, ఇద్దరు జూనియర్ అసిస్టెంట్లు పనిచేస్తున్నారు.ఉదయం 6 గంటలకే వివరాలు అప్ డేట్రాష్ట్రవ్యాప్తంగా అన్ని గురుకుల స్కూళ్లు, ఇంటర్, డిగ్రీ కాలేజీల్లో చదువుతున్న స్టూడెంట్స్ లో ఎవరు సిక్ అయ్యారన్న వివరాలను అక్కడ పనిచేస్తున్న హెల్త్ సూపర్ వైజర్ నుంచి తీసుకొని రోజూ ఉదయం 6 గంటల వరకు పోర్టల్ లో అప్ లోడ్ చేస్తున్నారు. పోర్టల్ లో స్కూల్ నేమ్ క్లిక్ చేయగానే స్టూడెంట్ వివరాలు, రోగం, ట్రీట్ మెంట్ వివరాలు అప్ డేట్ చేస్తున్నారు.పోర్టల్ లో జిల్లా, స్కూల్ లేదా కాలేజ్ పేరు, కోడ్, ఏ స్టూడెంట్ సిక్ అయ్యారు, కారణం ఏంటి, ఏ మందులు ఇచ్చారు, ప్రస్తుత పరిస్థితి ఏంటి, సీరియస్ గా ఉంటే జిల్లా లేదా హైదరాబాద్ కు తరలించడం వంటి సలహాలను ఉన్నతాధికారుల సలహాలతో కమాండ్ కంట్రోల్ సెంటర్ నిర్వాహకులు స్కూల్ హెల్త్ సూపర్ వైజర్లకు తెలపుతున్నారు.ఉదయం 9 గంటలకు ఎస్సీ గురుకుల సెక్రటరీ కృష్ణ ఆదిత్య, జాయింట్ సెక్రటరీ, అడిషన్ సెక్రటరీ, ఏడుగురు జోనల్ ఆఫీసర్లు, 3 మల్టీజోనల్ ఆఫీసర్లు, కమాండ్ కంట్రోల్ అధికారులతో జూమ్ మీటింగ్ నిర్వహిస్తూ సిక్ అయిన స్టూడెంట్స్ వివరాలు తెలుసుకుంటున్నారు.సీజనల్ వ్యాధులపై అలర్ట్గాము, తేలుకాటుకు స్టూడెంట్ గురైతే వెంటనే యాంటీవీనోమ్ వ్యాక్సిన్ ను హెల్త్ సూపర్ వైజర్లు అందించి పీహెచ్ సీ లేదా జిల్లా హాస్పిటల్ కు రిఫర్ చేస్తున్నారు. వీటితో పాటు జ్వరం, వీక్ నెస్ , సీజనల్ వ్యాధులు, అంటువ్యాధులు రాకుండా ఎప్పటికపుడు స్కూల్ సూపర్ వైజర్లకు పలు సలహాలు సూచనలు ఇస్తున్నారు.

# బీజేపీకే దక్కిన కరీంనగర్ మేయర్ పీఠం

**మేయర్‌గా కొలగాని శ్రీనివాస్**
- **వ్యూహాత్మకంగా వ్యవహరించిన బండి సంజయ్**

**టిమీడియా, ఫిబ్రవరి16, కరీంనగర్:** మేయర్ పీఠం ఏ పార్టీకి దక్కనుందనే ఉత్కంఠకు తెర పడింది. కార్పొరేషన్‌ను బీజేపీ కైవసం చేసుకుంది. మేయర్‌గా ఆ పార్టీకి చెందిన కొలగాని శ్రీనివాస్ ఎన్నికయ్యారు. 34 మంది కార్పొరేటర్ల మద్దతుతో మేయర్ పీఠాన్ని కమలదళం దక్కించుకుంది. డిప్యూటీ మేయర్‌గా అదే పార్టీకి చెందిన సునీల్ రావు నియమితులయ్యారు. ఈ మేరకు ఎన్నికల అధికారి ప్రకటించారు. కరీంనగర్ మేయర్ పీఠాన్ని



దక్కించుకోవడంలో కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యూహాత్మకంగా వ్యవహరించారు. మేయర్ పదవికి పోటీ పడ్డ కాంగ్రెస్ అభ్యర్థికి 21 ఓట్లు వచ్చాయి. బీఆర్ఎస్ తటస్థంగా వ్యవహరించింది.

### అధికార దుర్వినియోగం చేశారు

కరీంనగర్ గడ్డ మీద ప్రజాస్వామ్యం నిలబడిందని బండి సంజయ్ అన్నారు. మేయర్?గా ఎన్నికైన కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్?గా ఎన్నికైన సునీల్ రావుకు ఆయన అభినందనలు తెలిపారు. ప్రజల సహకారంతో ఇది సాధ్యం అయిందని తెలిపారు. పక్క పార్టీలతో జరిగిన కబడ్డీ కప్?లో బీజేపీ గెలిచిందన్నారు. కాంగ్రెస్ నేతలు అనేక కుట్రలకు పాల్పడ్డారని, అవన్నీ బయటికి చెప్పలేమని పేర్కొన్నారు. కరీంనగర్ బల్దియాపై కాషాయ జెండా ఎగురవేయాలన్న కల నెలవేరిందని గుర్తు చేశారు.

### కరీంనగర్‌లో మూడు పార్టీలు కలిశాయి

ప్రభుత్వం ఏర్పడాలన్న పోవాలన్నా కరీంనగర్ నుంచే, అందుకే బీజేపీని అడ్డుకునేందుకు అనేక కుట్రలు పన్నారని విమర్శించారు. కార్పొరేటర్లు అందరూ వెళ్లి కేంద్ర మంత్రి, సీఎంను కలిసి నిధుల కోసం అడుగుతామని, మేయర్?గా బీజేపీ నేత కాకుండా అనేక ప్రచారాలు చేశారని, వేములవాడ రాజన్న, కొండగట్టు అంజన్న, అమ్మవారిని నమ్ముకొన్నామని అన్నారు. ప్రజల మద్దతు ఉన్నప్పటికీ కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎందుకు కుట్రలు చేశారో అర్థం కాలేదని, మేజిక్ ఫిగర్ లేకున్నా ఎందుకు కుట్రలు పన్నారో తెలియదని, చీకటి ఒప్పందాలు చేసుకున్నారని విమర్శించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ఆట ప్రారంభిస్తే ఇప్పుడు తాము ముగించామని, కరీంనగర్?లో మూడు పార్టీలు కలిసి మమల్ని అడ్డుకున్నారని ఆరోపించారు. మీరంతా ఒక్కటే అని రుజువయిందని అన్నారు.

### ప్రమాణ స్వీకారం

అంతకు ముందు కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో నూతన పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ప్రత్యేక అధికారి ఆర్డీవో మహేష్ సభ్యులతో ప్రమాణ స్వీకారాన్ని చేయించారు. ఈ కార్యక్రమానికి బండి సంజయ్, మానకొండూరు ఎమ్మెల్యే, ఎక్స్ అఫిషియో సభ్యుడు సత్యనారాయణ హాజరైయ్యారు.

### ఓ రిసార్టులో వేర్వేరుగా క్యాంపులు

66 స్థానాలున్న కరీంనగర్ కార్పొరేషన్‌లో బీజేపీ అత్యధికంగా 30 స్థానాల్లో గెలిచినప్పటికీ బల నిరూపణ చేసుకొని పీఠాన్ని కైవసం చేసుకుంటుందా? అనే ఉత్కంఠ నెలకొంది. ఎట్టి పరిస్థితుల్లో మేయర్ పీఠాన్ని దక్కించుకుంటామని బండి సంజయ్ రెండ్రోజుల క్రితం ధీమా వ్యక్తం చేసినా ఆదివారం చోటుచేసుకున్న పరిణామాలు ఆసక్తిని రేపాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం, ఆల్ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఏఐఎఫ్‌బీ) సభ్యులు, స్వతంత్రులు కలిసి ఎలాగైనా కార్పొరేషన్‌ను తమకు అనుకూలంగా మలచుకోవాలనే విధంగా చక్రం తిప్పారని సమాచారం. ఇందులో భాగంగానే హైదరాబాద్ నగర శివారులోని ఓ రిసార్టులో వేర్వేరుగా క్యాంపులు నిర్వహించినట్లు తెలుస్తోంది. మేయర్ పదవి కోసం ఇరువర్గాల (కాంగ్రెస్, బీజేపీ) మధ్య సంఖ్యాపరంగా దోబూచులాట కొనసాగింది. చివరికి మేయర్ పీఠాన్ని బీజేపీనే దక్కించుకుంది.

# సన్న వడ్లకు బోనస్
### రూ.514.36 కోట్లు విడుదల




**టిమీడియా, ఫిబ్రవరి16, హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు తీపి కబురు అందించింది. గత ఖరీఫ్ సీజన్ సంబంధించి పెండింగ్ వరి సన్న రకాల బోనస్ బకాయిలు ప్రభుత్వం విడుదల చేసింది. రాష్ట్రంలో సన్న రకాల వరి పంట సాగు చేసిన అన్నదాతలకు క్వింటాల్ ధరపై 500 రూపాయల బోనస్ కోసం 514.36 కోట్ల రూపాయలు విడుదల చేసింది. ఈ మేరకు ఆర్థిక కేటాయింపులు చేసినట్లు పౌరసరఫరాల శాఖ అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ కీలకమైన పంపిణీ రాష్ట్రవ్యాప్తంగా 2025-26 ఖరీఫ్ సీజన్?లో సన్న రకాల వరి పంట సాగు చేసిన 2.17 లక్షల మంది రైతులకు ప్రయోజనం చేకూరనుంది.

### పంటల సాగును ప్రోత్సహించేందుకు

ఈ నిధుల విడుదలతో పాటు పౌరసరఫరాల సంస్థ వరి బోనస్ కోసం ఇప్పటికే 1939.58 కోట్ల రూపాయలు ప్రాసెస్ చేసి అర్హులైన రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసింది. అనూహ్య వాతావరణ మార్పుల నేపథ్యంలో నీటి వనరులు పుష్కలంగా ఉండటం, కీలక వ్యవసాయాన్ని మరింత లాభదాయకంగా మార్చే క్రమంలో పంట సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం వరి ఒక క్వింటా ధరపై 500 రూపాయలు అదనపు బోనస్ ఇస్తుండటంతో సన్న రకాల సాగు గణనీయంగా పెరుగుతోంది.

# బిల్‌గేట్స్‌తో సీఎం చంద్రబాబు భేటీ

**టిమీడియా, ఫిబ్రవరి16,అమరావతి బ్యూరో :** గేట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక ఛైర్మన్ బిల్‌గేట్స్‌తో ఏపీ సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. సోమవారం ఉదయం గన్నవరం ఎయిర్‌పోర్ట్‌కి వచ్చిన బిల్‌గేట్స్‌కు మంత్రి నారా లోకేష్ స్వగతం పలికారు. ఎయిర్‌పోర్ట్ నుంచి నేరుగా అమరావతిలోని రాష్ట్ర సచివాలయానికి చేరుకున్నారు. అక్కడ బిల్‌గేట్స్‌కు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్




సహా పలువురు మంత్రులు ఘనస్వాగతం పలికారు. అనంతరం వారితో బిల్‌గేట్స్ బృందం ప్రత్యేకంగా సమావేశమైంది. బిల్‌గేట్స్ వెంట ఆయన ప్రతినిధి బృందం సభ్యులు మైఖేల్ థియోడార్ జాయోగ్రులస్, క్రిస్టియాన మరియా ఇస్కుందర్, అంకుర్ చంద్రకాంత్ ఓరా, అర్చన వ్యాస్ ఉన్నారు.పాకిస్థాన్‌పై గెలుపు ఎప్పుడూ ప్రత్యేకమే.. ఇక టీ20 ప్రపంచకప్‌లో రెచ్చిపోతాం!సచివాలయంలో రియల్ టైమ్ గవర్నెన్స్ (ఆర్టీజీఎస్) కేంద్రాన్ని బిల్‌గేట్స్ సందర్శించారు. ఆర్టీజీఎస్ విధానాలు, సాధిస్తున్న ఫలితాల్ని గేట్స్‌కు సీఎం వివరించారు. పరిపాలనలో టెక్నాలజీ వినియోగం ద్వారా ప్రజలకు సేవలు మరింత వేగంగా, పారదర్శకంగా అందించేందుకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వివరించారు. గేట్స్ ఫౌండేషన్ సహకారంతో విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో కూటమి ప్రభుత్వం చేపట్టిన వివిధ ప్రాజెక్టులను మరింత విస్తరించే అంశంపై గేట్స్‌తో సీఎం చర్చించనున్నారు. ముఖ్యంగా గేట్స్ ఫౌండేషన్ సహకారంతో నడుస్తున్న సంజీవని ప్రాజెక్టు గురించి సీఎం వివరించనున్నారు.

# దేశవ్యాప్తంగా సీసీటీవీలు ఏర్పాటు

4లో..

### రాష్ట్రాలను కలుపుతూ భారీ నెట్‌వర్క్

కేంద్ర హోంమంత్రి అమిత్ షా



# భివాడి కెమికల్ ఫ్యాక్టరీలో భారీ పేలుడు..
### ఏడుగురు సజీవదహనం

4లో..

# అక్షర చిట్‌ఫండ్ డైరెక్టర్ శ్రీవిద్య అరెస్ట్

- **విదేశాలకు వెళ్లే క్రమంలో పట్టివేత**

**టిమీడియా, ఫిబ్రవరి16,వరంగల్**

కష్టమర్లను మోసం చేసి విదేశాలకు వెళ్లేందుకు యత్నించిన అక్షర చిట్?ఫండ్? డైరెక్టర్? పేరాల శ్రీవిద్యను పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. గ్రేటర్? వరంగల్?, హనుమకొండ నక్కలగుట్టలో చిట్?ఫండ్ ఆఫీస్? ఏర్పాటు చేసి పేరాల శ్రీనివాస్?రావు నాలుగేండ్లుగా వందలాది మందికి డబ్బులు ఇవ్వకుండా మోసం చేశాడు. దీంతో బాధితులు చిట్?ఫండ్? ముందు ఆందోళనకు దిగారు. దీక్షలు చేపట్టారు. ఈ క్రమంలో అతనిపై సుబేదారి పోలీస్? స్టేషన్?లో కేసులు నమోదయ్యాయి.శ్రీనివాస్?రావు తన భార్య



శ్రీవిద్యను డైరెక్టర్?గా చూపడంతో ఆమెపై 2022లో సుబేదారి పీఎస్?లో కేసు నమోదైంది. శ్రీనివాస్?తో పాటు శ్రీవిద్య సిటీ నుంచి పరారీలో ఉన్నారు. ఈక్రమంలో విదేశాలకు వెళ్లేందుకు ప్రయత్నాలు చేస్తున్నారనే సమాచారంతో పోలీసులు లుక్?ఔట్? నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తోంది. శ్రీవిద్య బెంగళూరు నుంచి విదేశాలకు వెళు తున్నారనే సమాచారంతో పోలీసులు అక్కడకు వెళ్లి ఆమెను అరెస్ట్ చేశారు. రాత్రి నగరానికి తీసుకొచిన పోలీసులు, కోర్టు ఆదేశాలతో ఆమెను నర్సంపేట సబ్? జైల్?కు తరలించారు. ఆమె భర్త శ్రీనివాస్?రావు ఇంకా పరారీలో ఉన్నాడు.

# ఎన్నికల వరకే రాజకీయాలు

- **కేంద్రమంత్రి బండి సంజయ్**

**టిమీడియా, ఫిబ్రవరి16, కరీంనగర్:**

మేయర్ పీఠం భారతీయ జనతా పార్టీ దక్కించుకుంది. కరీంనగర్ మేయర్ గా కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ గా సునీల్ రావు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్ నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... ఎన్నికల వరకే రాజకీయాలు.. ఈ తర్వాత రాజకీయాలు పక్కనపెట్టాలని పిలుపునిచ్చారు.కరీంనగర్ ను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతోనే ఎన్నికల బరిలోకి దిగామని సూచించారు. కరీంనగర్ అభివృద్ధికి కేంద్రమంత్రులు, రాష్ట్రమంత్రులనూ కలుస్తామని తెలిపారు. బీజేపీ మేయర్ ఉన్నారని రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వకపోయినా వదిలేదని లేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్, ఎంఐఎం, కాంగ్రెస్ పార్టీలన్నీ కలిసి సాధించింది ఏంటి? అని బండి సంజయ్ ప్రశ్నించారు. ఎన్నికల్లో తాము గెలిచినా... మేయర్ గా ఓడించేందుకు మూడు పార్టీలు కలిసి కుట్రలు చేశాయని ఆరోపించారు.



# ప్రియదర్శినిలో నైపుణ్యాభివృద్ధి దిశగా శిక్షణ

**టి మీడియా, ఫిబ్రవరి 16, ఖమ్మం రూరల్ :**




విద్యార్థినుల ఉపాధి అవకాశాలను మెరుగుపరచే లక్ష్యంతో, హైదరాబాద్ లోని ఐటీ కర్వ్‌లి సంస్థ సహకారంతో ఒక వారం రోజుల క్యాంపస్ రిక్రూట్‌మెంట్ శిక్షణ సోమవారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ ఒక వారం రోజుల క్యాంపస్ రిక్రూట్‌మెంట్ శిక్షణ కార్యక్రమం విద్యార్థినుల కెరీర్ అభివృద్ధికి ఎంతో ఉపయోగకరంగా నడుస్తుందని, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించే ఇలాంటి శిక్షణలు విద్యార్థినుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచి, ఉద్యోగ అవకాశాలకు సిద్ధం చేస్తాయని ,విద్యార్థినులు శిక్షణలో పొందిన జ్ఞానం, నైపుణ్యాలు వారి భవిష్యత్ వృత్తి జీవితంలో మేలుకలిగిస్తాయని ఇటువంటి పరిశ్రమ--విద్యాసంస్థల అనుసంధాన కార్యక్రమాలను భవిష్యత్తులో మరింత విస్తృతంగా నిర్వహించనున్నామని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ ఈ సి ఆర్ టి సెషన్లు మా విద్యార్థినుల కెరీర్ ప్రయాణంలో ఒక కీలక మలుపుగా నిలుస్తాయని, ఈ శిక్షణ ద్వారా అప్టిట్యూడ్, లాజికల్ రీజనింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్, గ్రూప్ డిస్కషన్‌లు, టెక్నికల్ ఀ హెచ్‌ఆర్ ఇంటర్వ్యూ పద్ధతులు, రెజ్యూమ్ తయారీ, అలాగే కెరీర్ ప్లానింగ్ వంటి అంశాలపై ప్రాయోగిక శిక్షణ అందించడం జరుగుతుందని, ప్రతి సెషన్ ఇంటరాక్టివ్‌గా సాగి, విద్యార్థినులు చురుకుగా పాల్గొనేలా రూపొందించబడిందని ,ప్రత్యేకంగా, విద్యార్థినుల్లో దాగి ఉన్న భయం, సందేహాలను తొలగిస్తూ వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే ఈ సెషన్ యొక్క ముఖ్య లక్ష్యమని, శిక్షణ అనంతరం విద్యార్థినుల కమ్యూనికేషన్‌లో, ఆలోచనా విధానంలో, సమస్యలను ఎదుర్కొనే తీరులో స్పష్టమైన మార్పు కనిపిస్తుందని, ఈ సెషన్లు కేవలం ఉద్యోగ సాధనకే పరిమితం కాకుండా, విద్యార్థినులను విజయవంతమైన ప్రొఫెషనల్స్‌గా, బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దే దిశగా ముందడుగు వేస్తాయని, పరిశ్రమ--విద్యా అనుసంధానంతో ఇలాంటి నాణ్యమైన శిక్షణ కార్యక్రమాలను భవిష్యత్తులో మరింత విస్తృతంగా నిర్వహిస్తూ, ప్రతి విద్యార్థిని తన కలలను నిజం చేసుకునేలా చేయడమే మా నిరంతర ప్రయత్నమని తెలిపారు. ఈ సందర్భంగా ఐటీ కర్వ్ ఫౌండర్ శరణ్యారామ్ మాట్లాడుతూ క్యాంపస్ రిక్రూట్‌మెంట్ ట్రైనింగ్ విద్యార్థుల కెరీర్ అభివృద్ధిలో అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తుందని తెలిపారు. నేటి పోటీ ప్రపంచంలో కేవలం అకడమిక్ విజ్ఞానం మాత్రమే సరిపోదని, పరిశ్రమలకు అవసరమైన అప్టిట్యూడ్, కమ్యూనికేషన్, సాఫ్ట్ స్కిల్స్ కూడా తప్పనిసరిగా ఉండాలని, ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు తమ బలాలు, బలహీనతలను గుర్తించి, లాజికల్ థింకింగ్, సమస్య పరిష్కార నైపుణ్యాలు, స్పోకెన్ ఇంగ్లీష్, ఇంటర్వ్యూ స్కిల్స్‌లో మెరుగుపడతారని చెప్పారు. మాక్ టెస్టులు, గ్రూప్ డిస్కషన్స్, ఇంటర్వ్యూ ప్రాక్టీస్ ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు. ఇది కేవలం ఉద్యోగం పొందడానికే కాకుండా, దీర్ఘకాలిక కెరీర్ నిర్మాణానికి బలమైన పునాదిగా ఉపయోగపడుతుందని, టీమ్‌వర్క్, లీడర్‌షిప్, పాజిటివ్ అటిట్యూడ్ వంటి గుణాలు విద్యార్థులను భవిష్యత్తులో విజయవంతులుగా నిలబెడతాయని అన్నారు. అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ అకాడమిక్ డైరెక్టర్ మాట్లాడుతూ, ప్రాయోగిక పరిజ్ఞానం మరియు నైపుణ్యాభివృద్ధి ద్వారా విద్యార్థినులు పోటీ ప్రపంచంలో నిలబడగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, మరియు ఫైనల్ ఇయర్ విద్యార్థినులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ధ్యాన కార్యక్రమం

**టీ మీడియా,ఫిబ్రవరి16,సింగరేణి(కారేపల్లి):**

ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం, జూనియర్ కళాశాలలో సోమవారం ఉదయం ధ్యాన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థినులకు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు పత్రీజీ సేవాదళ్ అధ్యక్షుడు చల్లా శ్రీనివాసరావు కళాశాల ప్రిన్సిపల్



ఝూన్సీ సౌజన్య మాట్లాడుతూ ధ్యానం చేయడం ద్వారా ఆలోచనల్లో స్పష్టత వస్తుందని, విద్యార్థులలో ఒత్తిడి తగ్గి చదువుపై దృష్టి కేంద్రీకరించగలరని తెలిపారు. ప్రతిరోజూ కొంతసేపు ధ్యానం అలవాటు చేసుకుంటే వ్యక్తిత్వ వికాసానికి దోహదపడుతుందని వివరించారు. ఇలాంటి ఆధ్యాత్మిక, ప్రేరణాత్మక కార్యక్రమాలు విద్యార్థుల్లో సానుకూల మార్పులకు దారితీస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కారేపల్లి మండల అధ్యక్షురాలు ముక్క స్వరాజ్యలక్ష్మి, కే శ్రీలక్ష్మి , బుజ్జమ్మ ,పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్న పాల్గొన్నారు.

# హస్తం చేతికి చైర్ పర్సన్ పీఠం

**టీ మీడియా, ఫిబ్రవరి 16, ఆత్మకూరు:**

వనపర్తి జిల్లా అమరచింత మున్సిపల్ ఎన్నికల్లో ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాకపోవడంతో హంగ్ ఏర్పడింది. ఈ నెల 13న ఎన్నికల ఫలితాలు రావడంతో గెలుపొందిన అభ్యర్థులను,ఆయా పార్టీల నాయకులు శిబిరాలకు తీసుకువెళ్లి భద్రపరుచున్నారు. గత మూడు రోజులుగా శిబిరాల్లో వుండినబీజేపీ,బీఆర్ఎస్ పార్టీలు చర్చించుకున్నపటికీ చైర్మెన్ అభ్యర్థి ఎవరు చైర్మన్ అనే నిర్ణయానికి రాకపోవడంతో కొంత సందిగ్ధం ఏర్పడింది. ఇదే అదునుగా చూసుకున్న కాంగ్రెస్ పార్టీ బీఆర్ ఎస్ అభ్యర్థులతో టచ్ లో ఉండి,2వ వార్డు అభ్యర్థికి చైర్ పర్సన్ పదవి ఇస్తామని హామీ ఇచ్చారు. దింతో 2వ వార్డు అభ్యర్థిని జింక సువర్ణ కాంగ్రెస్ మద్దతుతో చైర్ పర్సన్ పీఠం దక్కించుకున్నారు. దింతో అమరచింత మున్సిపాలిటీ పీఠం అధికార కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. గత మూడు రోజులుగా కొనసాగుతున్న చైర్మెన్ ఎన్నిక ఉత్కంఠకు




తెరపడింది. అంతకు ముందు బీఆర్ఎస్ చైర్ పర్సన్ భర్త జింక రవితో వాగ్వాదానికి దిగారు. తమ పార్టీ నుంచి గెలిచి కాంగ్రెస్ లోకి వెళ్లడం పట్ల మాజీ ఎమ్మెల్యే,ఆయన వర్గం ఆగ్రహం వ్యక్తం చేయడంతో ఉద్రిక్తతకు దారి తీసింది. బి ఆర్ ఎస్ లో 10 సంవత్సరాలు పనిచేసి కాంగ్రెస్ ఇచ్చిన తయి లకు తలోగ్గి కాంగ్రెస్ కు మద్దత్తు ఇవ్వడం మంచిది కాదని గ్రామస్తులు విమర్శలు చేస్తున్నారు. చైర్మన్ అభ్యర్థి భర్త కోసం మాజీ ఎమ్మెల్యే గల్లీలు తిరిగి అభ్యర్థి ని రూంలో దాచిపెట్టడం అక్కడికి కార్యకర్తలు రావడం, పోలీసులు వెళ్లగొట్టడం ప్రభుత్వ అధికారులతో ప్రభుత్వం చేపిచ్చిందని ప్రజలు విమర్శిస్తున్నారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలే చేయలేదు కానీ వార్డుల్లో వీరి ఇచ్చిన హామీలు చేయగలరా? అని గుసగుసలాడుతున్నారు. అదేవిధంగా ఆత్మకూరు మున్సిపాలిటీలో ఆరు వార్డులు కాంగ్రెస్ పార్టీ గెలవగా ఒక ముస్లిం సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థి, కురువ సామాజిక కులానికి చెందిన అభ్యర్థి పోటీ పడగా చివరికి కురువ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థి జి రాజేష్ నాగమణి ఆత్మకూర్ మున్సిపల్ చైర్మన్ అయ్యారు . దీంతో మక్తల్ నియోజకవర్గంలోని ఉన్న మూడు మున్సిపాలిటీలు కాంగ్రెస్ చే జెక్కించుకుంది. ఈ మూడు మున్సిపాలిటీలపై మంత్రి వాకిటి శ్రీహరి ప్రత్యేక శ్రద్ధ వహించారని కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి.

## వీరభద్ర స్వామి ఆదాయం 13.86 లక్షలు

**టీ మీడియా, ఫిబ్రవరి 16, భూర్గంపాడు :**

భూర్గంపాడు మండలంలోని గోదావరి నది మధ్యలో ఉన్న ప్రసిద్ధ మోతేగడ్డ వీరభద్ర స్వామి ఆలయంలో ఎండోమెంట్ శాఖ అధికారుల సమక్షంలో ఆదాయ లెక్కలు పూర్తి చేయబడ్డాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోతునూరు సూరమ్మ, ఉపసర్పంచ్ రాధాకృష్ణ, పిఏసిసి చైర్మన్ బిక్కసారి శ్రీనివాసరావు



ప్రముఖులుగా పాల్గొన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం ఆదాయం గణనీయంగా పెరిగినట్లు నిర్ధారణ అయింది. ఆలయ ఎక్స్‌ఫెక్యూటివ్ ఆఫీసర్ శేషయ్య మాట్లాడుతూ, వెంట్రుకలు, కొబ్బరికాయలు, దుకాణాలు, ఉండి వంటి వివిధ మూలాల నుంచి వచ్చిన ఆదాయాలను కలిపి మొత్తం 13,86,000 రూపాయలు అంటూ అధికారికంగా ప్రకటించారు. సర్పంచ్ పోతునూరు సూరమ్మ మాట్లాడుతూ, ఈ పెరుగుదల గ్రామ ప్రజల భక్తి, ఆలయ అభివృద్ధికి ముఖ్యమైనదని, భవిష్యత్ ప్రణాళికలకు ఇది బలమైన ఆధారమని చెప్పారు. ఉపసర్పంచ్ రాధాకృష్ణ ఈ లెక్కల పారదర్శకతను కొనియాడారు. మాజీ పిఏసిసి చైర్మన్ బిక్కసారి శ్రీనివాసరావు చేస్తూ, గ్రామ ప్రజలు, భక్తుల సహకారంతో ఆలయం మరింత గొప్పగా మారుతుందని, ఈ ఆదాయంతో అభివృద్ధి పనులు వేగంగా జరిగేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం ఎండోమెంట్ అధికారుల సమక్షంలో జరగడంతో అందరూ సంతృప్తి వ్యక్తం చేశారు. భక్తుల సంఖ్య పెరగడం, పండుగలు, దానపత్రాలు ఎక్కువగా రావడం వల్ల ఈ పెరుగుదల సాధ్యమైందని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈ ఆదాయం ఆలయ వసతుల మెరుగుదల, ప్రసాద వితరణ, భక్తుల సౌకర్యాల కోసం ఉపయోగించనున్నారు. గోదావరి దీవిపై ఉన్న ఈ పురాతన క్షేత్రం కాకతీయుల కాలంలో నిర్మితమైనది, మహాశివరాత్రి ఉత్సవాల సమయంలో భక్తులు పడవల ద్వారా చేరుకుంటారు. స్థానిక గిరిజనులు, గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని స్వాగతించుతూ, ఆలయం మరింత ప్రసిద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈవో శేషయ్య మరోసారి భక్తుల సహకారానికి ధన్యవాదాలు తెలిపారు.

## ప్రజావాణిలో ఓ అధికారి మొద్దు నిద్ర

**టీ మీడియా,ఫిబ్రవరి16,సింగరేణి(కారేపల్లి):**

ఖమ్మం జిల్లా సింగరేణి మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం నిర్లక్ష్యానికి నిలువెత్తు ఉదాహరణగా మారిందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రజల సమస్యలను స్వీకరించి పరిష్కారం చూపాల్సిన కీలక వేదికలో కొందరు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం చర్చనీయాంశంగా మారింది. సమావేశం జరుగుతుండగానే ఒక అధికారి నిద్రలో కనిపించడం అక్కడి వారిని ఆశ్చర్యానికి గురిచేసింది. ఇదే సమయంలో మరికొందరు అధికారులు మొబైల్ ఫోన్‌లకే పరిమితమై మాట్లాడటం, సందేశాలు పరిశీలించడం వంటి చర్యలు ప్రజల్లో అసంతృప్తిని రేపాయి. దూర ప్రాంతాల నుంచి ఆశతో వచ్చిన ప్రజలు తమ సమస్యలు వినిపించుకునే అవకాశమే లేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజావాణి వంటి ముఖ్య కార్యక్రమాల్లో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, జరిగిన ఘటనలపై ఉన్నతాధికారులు దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.






## వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్‌కు సన్మానం

**టి మీడియా , ఫిబ్రవరి 16,ఖమ్మం రూరల్ :**

కాంగ్రెస్ పార్టీ ఏదులాపురం మున్సిపాలిటీ 14వ వార్డు కౌన్సిలర్ వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్ ను కాంగ్రెస్ నాయకులతో కలిసి వజ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. సోమవారం ఏదలాపురం మున్సిపాలిటీ పరిధి 14వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గా ఎన్నికై వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్ తెల్లారిపల్లి తన ఇంటి వద్ద కాంగ్రెస్ నాయకులు ఘనంగా శాలువా పూలమాలలతో



సన్మానించి, కేక్ కట్ చేపిచ్చారు . ఈ సందర్భంగా వజ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. నాయకుల ప్రలోభాలకు లొంగకుండా అనుక్షణం కష్టపడి గెలిచినందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏదులాపురం కాంగ్రెస్ నాయకులు కొంకా స్వరూప్ చౌదరి, రాయల శ్రీనివాసరావు, కుంకు శ్రీను,మేదరమెట్ల వెంకటేశ్వరరావు, పెద్ది నాగేశ్వరరావు, తోటకూరి నాగేశ్వరరావు,రామారావు, ఇంటూరి వెంకటేశ్వరరావు, వెంకటేశ్వరరావు, జయకర్, దారావత్ శీను, నరసింహారావు, ప్రభాకర్ పాల్గొన్నారు.

# సేవాలాల్ 287వ జయంతి

**టీ మీడియా ,ఫిబ్రవరి 16, భద్రాచలం టౌన్ :**

భద్రాచలం లో గిరిజన ఆరాధ్య దైవం సంత్ శ్రీ శ్రీ శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతి వేడుకలను భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పటల్ రిటైర్డ్ ఆర్ జె డి ప్రిన్సిపల్ వాంకుడోత్ కృష్ణ నాయక్ సతీమణి రజనీకుమారి ఇంటి ఆవరణ నందు భోగ్ బండారో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఆర్ జె డి ప్రిన్సిపల్ వాంకుడోత్ కృష్ణ నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ బంజారాలను ఐక్యం చేయడం కోసం ప్రతి తండాను వారి అభివృద్ధి కోసం వారు స్వతహాగా స్వయం కృషితో ఎదగాలని తద్వారా అనే నినాదంతో ఆనాటి కాలంలో ఎంతో కృషి చేశారన్నారు. అదేవిధంగా



బ్రిటిష్ కాలం లో కూడా మతమార్పిడిని వ్యతిరేకించిన మహనీయుడు సేవాలాల్ మహారాజ్ అని కొనియాడారు. సేవాలాల్ మహారాజ్ 18వ శతాబ్దాని కి చెందిన గొప్ప ఆధ్యాత్మిక గురువు, సంఘ సంస్కర్త. ఆయనను బంజారాలు (లంబాడీలు) తమ ఇష్టదైవంగా పూజిస్తారు. ఆయన ఫిబ్రవరి 15, 1739 న అనంతపురం జిల్లాలోని గొత్తి సమీపంలోని సేవాగఢ్ (రామచంద్రపురం)లో జన్మించారు. అహింస, శాంతి, మరియు మానవత్వాన్ని ఆయన బోధించారు. ముఖ్యంగా మూఢనమ్మకాలను విడనాడాలని, పర్యావరణాన్ని ప్రేమించాలని మరియు మహిళలను గౌరవించాలని ఆయన పిలుపునిచ్చారు. సేవాలాల్ జయంతినీ రాష్ట్ర పండుగగా గుర్తించి సెలవు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బంజారా సంఘం నాయకులు బన్సీలాల్ హెల్త్ డిపార్ట్మెంట్, భూక్యా రంగ, రిటైర్డ్ ప్రిన్సిపాల్ తిప్పన్న సిద్ధులు, భూక్యా రంజిత్ నాయక్ , మదర్, హెచ్ఎం భాష , జూనియర్ కాలేజ్ లెక్చరర్ మాన్సింగ్, మోతిలాల్ స్కూల్ అసిస్టెంట్, ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ జాన్ మిల్టన్, అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీనివాస్, లైబ్రరియన్ గరుడాచలం, హెచ్ఎం మదార్ నాయక్, భూక్యా మాన్ సింగ్, రిటైర్డ్ ప్రిన్సిపల్ బిక్షపతి

## ఎంపీడీవో కార్యాలయంలో అటకెక్కిన పారిశుద్ధ్యం

**టీ మీడియా,ఫిబ్రవరి16,సింగరేణి(కారేపల్లి):**

ప్రజలకు సేవలు అందించాల్సిన సింగరేణి మండల పరిషత్ కార్యాలయంలో పారిశుద్ధ్యం అటకెక్కడం విమర్శలకు దారితీస్తోంది. ఎంపీడీవో కార్యాలయం ముందున్న కొద్దిపాటి ప్రాంగణంలో మామిడి పూత, ఎండిన ఆకులు, ప్లాస్టిక్ టీ గ్లాసులు, వాటర్ బాటిల్లు పేరుకుపోయి చెత్తకుప్పలా మారింది. రోజూ అధికారులు, సిబ్బంది రాకపోకలు సాగుతున్నా దీనిపై కనీస చర్యలు లేకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. గతంలో పనిచేసిన ఎంపీడీవో ప్రభుత్వ ధనంతో ఎంపీడీవో కార్యాలయంలో ఆ కొద్దిపాటి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పచ్చిక గడ్డి పూర్తిగా మాయం అయి, అదే ప్రదేశం ఇప్పుడు చెత్తాచెదరానికి నిలయంగా మారడం నిర్వాహకుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తోంది. ప్రభుత్వ నిధులతో చేసిన అభివృద్ధి పనులను కాపాడలేకపోవడం బాధ్యతారాహిత్యమేనని స్థానికులు మండిపడుతున్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం పై ఉపన్యాసాలు ఇచ్చే అధికారులు, తమ కార్యాలయం ముందే శుభ్రతను కాపాడలేకపోతే ప్రజలకు ఏ సందేశం ఇస్తారనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మేల్కొని తక్షణ చర్యలు చేపట్టాలని మండల ప్రజలు సూచిస్తున్నారు






## రెండు విడతలుగా శిక్షణా కార్యక్రమాలు

**టీ మీడియా, ఫిబ్రవరి16, అశ్వాపురం :**

అశ్వాపురం మండలం లో మొదటి విడత శిక్షణ కార్యక్రమం మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలో నిర్వహించారు. గౌరవ తెలంగాణ పంచాయతీరాజ్ కమిషనర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల అనుసరించి పంచాయతీరాజ్ చట్టం 2018 పై అవగాహన కల్పించుటకు నూతన ఎన్నిక కాబడిన అశ్వాపురం మండలంలోని




వార్డు సభ్యులకు రెండు విడుతలుగా ఐదు రోజులపాటు మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్వహించబడింది. మొదటి విడత శిక్షణ కార్యక్రమం ది.16-02-2026 నుండి 20-02-2026 వరకు నిర్వహిస్తారు అని, ఈ కార్యక్రమాన్ని ఎంపీడీఓ శ్రీ జి. ముత్యాల రావు ప్రారంభించారు. మొదటి విడతలో 12 గ్రామ పంచాయతీల వార్డు సభ్యులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ, ఐదు రోజులపాటు నిర్వహించే ఈ శిక్షణ కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ వార్డు సభ్యులు సమర్థంగా వినియోగించుకుని తమ గ్రామ పంచాయతీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. రెండవ విడత శిక్షణ కార్యక్రమం మిగిలిన 12 గ్రామ పంచాయతీలకు ది.23-02-2026 నుండి 27-02-2026 వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గారు ముత్యాల రావు, యూడీసీ శ్రీమతి డి. పద్మావతి గారు, అశ్వాపురం గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీ దాసరి మల్లేశం గారు టీఓటీలు మరియు వివిధ గ్రామాల గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టుదలతోచదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి

- **కళాశాల ప్రిన్సిపల్ శ్రీ బిజె విద్యాసాగర్**

**టీ మీడియా ఫిబ్రవరి 16 కామేపల్లి:**

2025 26 విద్యా సంవత్సరానికి గాను ఏర్పాటు చేయబడిన వీడ్కోలు సమావేశము కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ బిజే విద్యాసాగర్ అధ్యక్షతన నిర్వహించబడింది ఈ సమావేశంలో రెండవ సంవత్సర విద్యార్థిని విద్యార్థులు మరియు మొదటి సంవత్సరం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు




పాల్గొన్నారు ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు అందరూ విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడారు రానున్న వార్షిక పరీక్షల్లో విద్యార్థులందరూ ఉత్తమ ఫలితాలు సాధించాలని వారు తెలిపారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ కష్టపడితే సాధించనిది ఏదీ లేదని పట్టుదలతో చదివినట్లయితే రానున్న వార్షిక పరీక్షల్లోనే కాకుండా భవిష్యత్తు చదువుల్లో కూడా ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నతమైన స్థానానికి చేరుకుంటారని విద్యార్థుల ఉద్దేశించి ప్రసంగించడం జరిగింది. ఈ సమావేశంలో విద్యార్థిని విద్యార్థులు కళాశాలకు సంబంధించి వారి యొక్క అనుభవాలను గుర్తు చేసుకోవటంతో పాటు అధ్యాపకులు వారి పట్ల చేస్తున్న కృషికి కృతజ్ఞతలు తెలిపారు . ఈ సమావేశ అనంతరం విద్యార్థిని విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## ప్రమాణ స్వీకారం చేసిన బిఆర్ఎస్ నాయకులు

**టీ మీడియా ,ఫిబ్రవరి 16 ,పెబ్బేరు**

సోమవారంపెబ్బేరు పట్టణ పరిధిలో జరిగినటువంటి మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా బిఆర్ఎస్ పార్టీ పెద్దలు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బలపరిచిన అభ్యర్థులు 1 వ వార్డ్ కౌన్సిలర్ గా ఎద్దుల కరుణ శ్రీ సాయినాథ్ గారు 3 వ వార్డ్ కౌన్సిలర్ గా హరిశంకర్ నాయుడు 8వ వార్డు కౌన్సిలర్ గా శివప్రసాద్



రెడ్డి 10 వ వార్డు కౌన్సిలర్ గా మంగరాయి మన్యం 12వ వార్డు కౌన్సిలర్ గా సౌజన్య దిలీప్ రెడ్డి ఘనంగా కౌన్సిలర్లుగా ప్రమాణ స్వీకారం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధికారంలో లేనప్పటికీ పార్టీని తమను నమ్మి ప్రజలు తమకు ఇచ్చిన బాధ్యతను పూర్తి నిబద్ధత నిర్వహిస్తామని అలాగే వేన్నంటి నడిపించిన ప్రజలకు కార్యకర్తలకు నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.




# ఏదులాపురం మున్సిపల్ చైర్‌పర్సన్‌గా పోకబత్తిని అనిత

- వైస్ చైర్మన్‌గా తమ్మినేని నవీన్

**టీ మీడియా ,ఫిబ్రవరి 16 ,ఖమ్మం రూరల్ :**

ఏదులాపురం మున్సిపాలిటీకి సంబంధించిన వార్డు కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం, చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నిక సోమవారం జరిగింది. ఖమ్మం రూరల్ ఎంపీడీఓ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ కె. శ్రీనివాస్ రెడ్డి, ఏదులాపురం మున్సిపాలిటీ కమిషనర్ మున్వర్ అలీ ఆధ్వర్యంలో తొలుత 32 మంది వార్డు కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం చైర్‌పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియ చేపట్టారు. సింగిల్ సెట్ నామినేషన్లు దాఖలు కావడంతో చైర్ పర్సన్ ఎన్నిక లాంచనమైంది. చైర్‌పర్సన్‌గా 23వ వార్డు కౌన్సిలర్ పోకబత్తిని అనితను కౌన్సిలర్లు ఎన్నుకోగా వైస్ చైర్మన్‌గా 14వ వార్డు కౌన్సిలర్ తమ్మినేని నవీన్ ను మెజారిటీ సభ్యులు ఎన్నుకోవడం జరిగింది. అనంతరం మొదటి కౌన్సిల్ సమావేశం జరిగింది. ప్రమాణ స్వీకారం చైర్‌పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియలో ఎలాంటి అవకతవకలు చోటు చేసుకోకుండా, శాంతిభద్రతలకు భంగం కలగకుండా ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ సీఐ ముష్కరాజ్ ఆధ్వర్యంలో పోలీసు అధికారులు భారీ బందోబస్తు నిర్వహించారు. బీఆర్ఎస్, సిపిఎం కూటమికి సంబంధించిన వార్డు కౌన్సిలర్లు పెరుమల్లపల్లి మరియమ్మ. మొరిమేకల సత్యనారాయణ, హైమావతి, మల్లయ్య తొలుత కలిసి రాగా అనంతరం కాంగ్రెస్ పార్టీ వార్డు కౌన్సిలర్లు ఆ తర్వాత ముగ్గురు వార్డు కౌన్సిలర్లు ఒక స్వతంత్ర అభ్యర్థి ప్రమాణ స్వీకారానికి హాజరయ్యారు.

# ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు కఠిన చర్యలు

- సరిహద్దులో చెక్ పోస్టులు ఏర్పాటు
- టెలీకాన్ఫరెన్స్ లో పోలీస్ కమిషనర్

**టిమీడియా, ఫిబ్రవరి16,ఖమ్మం :**



ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణకు ఇసుక అక్రమ రవాణాకు పాల్పడే వారి పట్ల అత్యంత కఠినంగా వ్యవహరించాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. టెలీకాన్ఫిరెన్స్ లో పోలీస్ అధికారులతో మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణకు అక్రమ ఇసుక రవాణాను అడ్డుకునేందుకు జిల్లా సరిహద్దు పోలీస్ స్టేషన్ల పోలీస్ అధికారులు కఠిన చర్యలు చేపట్టాలని, సరిహద్దు ప్రాంతాల్లో ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి పూర్తిస్థాయిలో నిర్మూలించేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని, అక్రమంగా తరలిస్తున్న లారీలను సీజ్ చేయాలని ఆదేశించారు. రవాణాకు అవకాశం ఉన్న అన్ని మార్గాలలో చెక్ పోస్టుల ద్వారా ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలన్నారు. ఇసుక అక్రమంగా రవాణా చేసినా, నిల్వ ఉంచినా వెంటనే చట్ట ప్రకారం జరిమానాలు విధించడం, కేసులు నమోదు చేయడం, వాహనాలను జప్తు చేయాలన్నారు. అధికారులంతా ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. ఖమ్మం కమిషనరేట్ పరిధిలో ఏర్పాటు చేసిన సరిహద్దు చెక్ పోస్టులలో పోలీస్ సిబ్బంది మూడు షిఫ్టులలో 24 గంటలు పనిచేస్తాయని పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు. స్థానిక వినియోగానికి, ఇందిరమ్మ ఇళ్లకు తప్పనిసరిగా తెలంగాణ లోని అధికారిక మైనింగ్ నిబంధనలు అనుసరించిన ఇసుకను ఉపయోగించాలని కాంట్రాక్టర్లకు, స్థానికులకు సూచించారు.

# నిజామాబాద్‌లో ఎక్కువ వరి దిగుబడి

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**టిమీడియా, ఫిబ్రవరి16, నిజామాబాద్ :**



కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక నిజామాబాద్ లో ఎక్కువ వరి దిగుబడి వచ్చిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డివెల్లడించారు. నిజామాబాద్ జిల్లాలో కాంగ్రెస్ నేతలు నిర్వహించిన మీడియా సమావేశంలో ఉత్తమ్ మాట్లాడుతూ... నిజామాబాద్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. నిజామాబాద్ నగరం అభివృద్ధి చెందేందుకు నిధులు కేటాయిస్తామని తెలిపారు. అటు నిజామాబాద్ కార్పొరేషన్ కాంగ్రెస్ హస్త'గత'మైంది. నిజామాబాద్ మేయర్ గా ఉమారాణి, డిప్యూటీ మేయర్ గా సల్మా తహసీన్ ఎన్నికయ్యారు. ఎంఐఎం సహకారంతో నిజామాబాద్ మేయర్ గెలిచామని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ వెల్లడించారు. నిజామాబాద్ అభివృద్ధికోసమే ఎంఐఎంతో కలిశామని తెలిపారు. బీసీలకి నిజామాబాద్ మేయర్ పదవి కట్టబెట్టామని చెప్పారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ లను బీజేపీ అడ్డుకున్నా పార్టీ పరంగా న్యాయం చేశామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రుల సహకారంతో నిజామాబాద్ అభివృద్ధి చేస్తామని మహేష్ గౌడ్ హామీ ఇచ్చారు.



# చైర్మన్, వైస్ చైర్మన్‌లుగా భార్యాభర్తలు

- రాష్ట్రంలోనే అరుదైన ఘట్టం

**టీ మీడియా ,ఫిబ్రవరి 16 , అశ్వారావుపేట:**

పురపాలక సంఘం చైర్పర్సన్ గా భార్య,వైస్ చైర్మన్ భర్త ఎన్నిక కావడం రాష్ట్రంలోనే అరుదైన ఘట్టంగా నమోదయింది. మొత్తం 22 వార్డుల్లో 17 మంది కాంగ్రెస్,ఇరువురు టీఆర్ఎస్,ఇరువురు స్వతంత్రులు,ఒకరు బీజేపీ అభ్యర్థులు గెలుపొందడం తో మున్సిపల్ పీఠం కాంగ్రెస్ కైవసం చేసుకుంది. 6 వ వార్డు కౌన్సిలర్ గా ఎన్నికైన జూపల్లి శశికళ, 13 వ వార్డు కౌన్సిలర్ గా ఎన్నికైన శశికళ భర్త, కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్ బాబు లు కాంగ్రెస్ అభ్యర్థులు గా గెలుపొందారు. జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ దినేష్ వి.పాటిల్ చే నియమించబడిన అశ్వారావుపేట మున్సిపల్ చైర్మన్ ఎన్నికల అధికారి,భూ పరిపాలన ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ జే.కార్తీక్ పర్యవేక్షణలో కౌన్సిలర్ లు ప్రమాణ స్వీకారం చేశారు.అనంతరం జరిగిన ప్రత్యేక సమావేశంలో మున్సిపల్ ఛైర్పర్సన్ గా జూపల్లి శశికళ ను 10 వ వార్డు కౌన్సిలర్ మిండ హరిబాబు ప్రతిపాదించగా 12 వ వార్డు కౌన్సిలర్ అట్టం రమ్య లు బలపరిచారు.శశికళ కు పోటీ గా ఎవరూ లేకపోవడంతో శశికళ ను అశ్వారావుపేట ఛైర్పర్సన్ గా ధృవీకరిస్తూ ఎన్నికల అధికారి ప్రకటించారు.అనంతరం వైస్ చైర్మన్ గా జూపల్లి రమేష్ బాబు ను 1 వ వార్డు కౌన్సిలర్ దేరంగుల ప్రసాద్ ప్రతిపాదించగా,2 వ వార్డు కౌన్సిలర్ దగ్గుమల్లి మౌనిక బలపరిచారు.ఈయనకు సైతం పోటీగా ఎవరూ రాకపోవడంతో జూపల్లి శశికళ,జూపల్లి రమేష్ బాబులు తో అశ్వారావుపేట ఛైర్పర్సన్,ఉప చైర్మన్ లు ఎన్నికల అధికారి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ మున్సిపల్ దంపతులకు నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ లు,ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా,అధికారులు,పలు పార్టీల నాయకులు,వివిధ సంఘాల బాధ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు.2025 లో నూతనంగా ఏర్పడిన అశ్వారావుపేట మున్సిపాలిటీకి తొలిసారి జరిగిన ఎన్నికల్లో వెలమ సామాజిక వర్గం నుండి,భార్యాభర్తలు మొట్టమొదటి చైర్మన్,వైస్ చైర్మన్ పదవులను అలంకరించడం చర్చనీయాంశం అయింది. ఈ సందర్భంగా అభిమానులు,అనుచరులు కాంగ్రెస్ శ్రేణులు బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు.

# మున్సిపల్ చైర్మన్ , వైస్ చైర్మన్ ఎన్నిక వాయిదా

**టిమీడియా, ఫిబ్రవరి16, జనగామ :**



తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం మున్సిపల్ పీఠాలను దక్కించుకునే క్రమంలో రాజకీయంగా తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ముఖ్యంగా జనగామ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక సోమవారం (ఫిబ్రవరి 16) నాటకీయ పరిణామాల మధ్య వాయిదా పడింది. మున్సిపల్ కార్యాలయం వద్ద చోటుచేసుకున్న ఆందోళనలు, కౌన్సిల్ హాల్‌లో సభ్యుల మధ్య నెలకొన్న గందరగోళం వల్ల సభ నియంత్రణలో లేదని, అందుకే ఎన్నికను రేపటికి వాయిదా వేస్తున్నట్లు ఆర్డీఓ ప్రకటించారు. టాలీవుడ్ డెబ్యూకి బాలీవుడ్ బ్యూటీస్ రెడీజనగామ మున్సిపాలిటీలోని 30 వార్డులకు గానూ ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాకపోవడంతో 'హంగ్' ఏర్పడింది. బీఆర్ఎస్ అత్యధిక సీట్లతో అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ, అధికారం దక్కించుకోవడానికి అవసరమైన మ్యాజిక్ ఫిగర్ లేదు. కాంగ్రెస్ పార్టీ కూడా పీఠం దక్కించుకోవడానికి ప్రయత్నిస్తుండటంతో, స్వతంత్ర అభ్యర్థులు ఇప్పుడు కింగ్ మేకర్లుగా మారారు. ఈ నేపథ్యంలోనే కౌన్సిలర్ల మద్దతు కూడగట్టే క్రమంలో తీవ్రస్థాయిలో రాజకీయ ఎత్తుగడలు మొదలయ్యాయి.ఎన్నికకు ముందు జనగామలో కిడ్నాప్ కథనాలు కలకలం రేపాయి. తమ కౌన్సిలర్లను ప్రత్యర్థి పార్టీలు కిడ్నాప్ చేశాయని ఒక వర్గం ఆరోపించగా, పోలీసుల ఒత్తిడితో అక్రమంగా కేసులు పెడుతున్నారని మరో వర్గం నిరసన వ్యక్తం చేసింది. మున్సిపల్ కార్యాలయం వెలుపల వివిధ పార్టీల కార్యకర్తలు భారీగా గుమిగూడి నినాదాలు చేయడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. పోలీసులు లాఠీచార్జ్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడటంతో ఆ ప్రాంతమంతా రణరంగాన్ని తలపించింది.ఎన్నిక వాయిదా పడటంపై బీఆర్ఎస్ నేతలు తీవ్రంగా స్పందించారు. తాము విజయం సాధిస్తామనే భయంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులపై ఒత్తిడి తెచ్చి ఎన్నికను పోస్ట్‌పోన్ చేయించిందని మండిపడ్డారు. అధికారుల తీరు ప్రజాస్వామ్య విరుద్ధమని, కలెక్టర్ , పోలీస్ విభాగం ఏకపక్షంగా వ్యవహరిస్తున్నాయని వారు ఆరోపించారు. ఎప్పుడు ఎన్నిక నిర్వహించినా గెలిచేది తామేనని ధీమా వ్యక్తం చేశారు.

# కొత్తగూడెం మేయర్‌గా మూడ్ గణేశ్

- డిప్యూటీ మేయర్‌గా లలిత కుమారి

**టీ మీడియా ,ఫిబ్రవరి 16 , భద్రాద్రి కొత్తగూడెం:**



కొత్తగూడెం కార్పొరేషన్ మేయరు పీఠం సిపిఐ దక్కించుకుంది. తొలి మేయర్‌గా మూడ్ గణేష్ సోమవారం నగర పాలక సంస్థలో ప్రమాణస్వీకారం చేశారు. ఇటీవల జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో 60 డివిజన్లకు సిపిఐ, కాంగ్రెస్ చేరో 22 స్థానాలను గెలుచుకోవడంతో పూర్తి మెజారిటీ ఎవరికి రాలేదు. దీంతో కాంగ్రెస్ కు సిపిఐ కి పొత్తు తప్పలేదు. రెండు పార్టీలు రెండున్నరేండ్లు మేయర్ చేసుకునే ఒప్పందంతో రాజీ కుదుర్చుకున్నారు. సిపిఐ మేయర్‌గా మూడు గణేశ్, డిప్యూటీ మేయర్ గా లలిత కుమారి లను ఓటింగ్ పద్ధతి ద్వారా ఎన్నుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఎంపీ రఘురాంరెడ్డి, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, కమిషనర్ సుజాత పాల్గొన్నారు.

# పాలకవర్గ ప్రమాణ స్వీకారం..జర్నలిస్టులకు నో ఎంట్రీ

- అనుమతి నిరాకరించినందుకు ధర్నా

**టీ మీడియా ,ఫిబ్రవరి 16 , సత్తుపల్లి:**



సత్తుపల్లి మున్సిపాలిటీలో నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి అనుమతి ఇవ్వకపోవడంతో స్థానిక జర్నలిస్టులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ధర్నాకు దిగారు.జర్నలిస్టుల సమాఖ్య ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన ప్రజాప్రతినిధుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మీడియా కవరేజ్ చేసేందుకు అనుమతి నిరాకరించడం తగదని వారు అభిప్రాయపడ్డారు. ప్రజలకు సమాచారం అందించాల్సిన మీడియాను అడ్డుకోవడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ, ప్రజల ఓట్లతో గెలిచిన కౌన్సిలర్ ప్రమాణ స్వీకారం ప్రజల ముందే పారదర్శకంగా జరగాలి. అధికారుల వైఖరి అనుమానాలకు తావిస్తోందని ఆరోపించారు. వెంటనే అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# మంథని మున్సిపల్ చైర్మన్‌గా ఓడ్నాల శ్రీనువాస్

- వైస్ చైర్మన్ గా ముసుకుల సయేందర్ రెడ్డి

**టిమీడియా, ఫిబ్రవరి16,మంథని:**



మంథని మున్సిపల్ చైర్మన్ గా ఓడ్నాల శ్రీనువాస్ నువైస్ చైర్మన్ గా ముసుకుల సయేందర్ రెడ్డి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం మంథని మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిలర్ లతో మంథని ఆర్డీఓ సురేష్, కమిషనర్ మనోహర్ లు ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా నూతన చైర్మన్, వైస్ చైర్మన్ లు మాట్లాడుతూ తమ పై నమ్మకంతో తమను చైర్మన్ గా, వైస్ చైర్మన్ గా ఎన్నుకున్న కౌన్సిలర్లకు, సహకరించిన మంత్రి శ్రీధర్ బాబుకు యువ నాయకుడు శ్రీను బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో రాబోయే రోజుల్లో మంతిని పట్టణాన్ని అన్ని హంగులతో అభివృద్ధి చేసేందుకు నిరంతరం కష్టపడతామని, మంథని పట్టణ ప్రజలు 13 కౌన్సిలర్ లకు గాను 11 మంది కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ లను గెలిపించినందుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

# అభివృద్ధికి కట్టుబడి పనిచేద్దాం

- ఎమ్మెల్యే గడ్డం వినోద్

**టిమీడియా, ఫిబ్రవరి16,బెల్లంపల్లి:**



మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు ఎంతో ఆశతో కాంగ్రెస్ పార్టీ నీ గెలిపించారని, బెల్లంపల్లి అభివృద్ధికి కోసం పనిచేయాలని ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. క్యాంప్ ఆఫీస్ లో సోమవారం నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్ పర్సన్ దావా స్వాతి, వైస్ చైర్మన్ రాగం శెట్టి సత్యనారాయణ తో కలసి ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. బెల్లంపల్లి ప్రజలు అభివృద్ధి కోసమే కాంగ్రెస్ పార్టీ కి పట్టగట్టారని పేర్కొన్నారు. 20 ఏళ్ల క్రితం తర్వాత బెల్లంపల్లికి పురపగ్గాలు చేతికొచ్చాయని అన్నారు.ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధి కోసం పని చేయాలన్నారు. ప్రజలకు జవాబుదారీగా ఉండాలని సూచించారు. మున్సిపల్ చైర్పర్సన్, వైస్ చైర్మన్,కౌన్సిలర్లు సరిగా పని చేయకపోతే ప్రజలు ప్రశ్నించే పరిస్థితి నెలకొంటుందన్నారు. బెల్లంపల్లి ప్రజలు చైతన్యవంతమైన వారిని ప్రశ్నించే పరిస్థితి తలెత్తకుండా అభివృద్ధి కోసం పాటుపడాలని హితవుపలికారు.సీఎం రేవంత్ రెడ్డినీ నూతనంగా గెలిచిన కౌన్సిల్ తో వెళ్లి బెల్లంపల్లి మున్సిపల్ అభివృద్ధి కోసం నిధులు అడుగుతామన్నారు. ఇప్పటికే రూ. 20 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. అభివృద్ధి ఎజెండా లక్ష్యంతో నూతనంగా గెలిచిన కౌన్సిలర్ పని చేయాలని ఉద్బాటించారు. అన్ని విధాలుగా కౌన్సిలర్ల కు అండగా ఉంటూ అభివృద్ధిలో బెల్లంపల్లి ని అగ్రస్థానంలో నిలబట్టేందుకు తమ సహకారం ఉంటుందన్నారు. బెల్లంపల్లి ప్రజలకు రుణపడి ఉంటామన్నారు.

**ఈ గెలుపు ప్రజలది..**

నూతనంగా చైర్ పర్సన్ గా ఎన్నికైన దావ స్వాతి మాట్లాడుతూ, బెల్లంపల్లి ని సుందరవదనంగా తీర్చిదిద్దామని అన్నారు. బెల్లంపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా బెల్లంపల్లి పురపాలక సంఘం పనిచేస్తుందన్నారు. ప్రజల అవసరాలను తీర్చడం ప్రధాన ఏజండగా పనిచేస్తామన్నారు. ఎంతో నమ్మకంతో తమను గెలిపించినందుకు ప్రజల రుణం అభివృద్ధి రూపంలో తీర్చుకుంటామన్నారు. అనంతరం వైస్ చైర్మన్ గా ఎన్నికైన రాగం శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ బెల్లంపల్లి అభివృద్ధి కోసం కలిసికట్టుగా ఒక జట్టుగా పనిచేస్తామని అన్నారు. ఈ సమావేశంలో నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మొక్క మీది... సంరక్షణ మాది

- వార్డ్ మెంబర్ బత్తుల శిరీష

**టీ మీడియా ,ఫిబ్రవరి 16, భూర్గంపాడు :**



భూర్గంపాడు మండల పరిధిలోని ఇరవెండి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న పల్లె ప్రకృతి వనంలో వార్డ్ మెంబర్ బత్తుల శిరీష పుట్టినరోజు వేడుకలను సోమవారం వినూత్నంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శిరీష మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణకు తన వంతు కృషిని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ పాల్గొని అభినందనలు తెలిపారు. గ్రామ పంచాయతీ సెక్రటరీ స్పందన శాలువా వేసి, బొకే తో సత్కరించారు. సర్పంచ్ బాబురావు, ఉపసర్పంచ్ రామారావు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు తమ పుట్టినరోజు వంటి ప్రత్యేక సందర్భాల్లో కనీసం ఒక మొక్క నాటాలని పిలుపునిచ్చారు. మొక్కను మీరు నాటండి, దాని సంరక్షణ బాధ్యత మాది అంటూ గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. పల్లె ప్రకృతి వనం వంటి ప్రదేశాల్లో పుట్టినరోజులు జరుపుకోవడం ద్వారా పర్యావరణానికి మేలు చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వార్డ్ సభ్యులు, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కొలువుదీరిన నూతన పాలక వర్గం

- ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి అడ్లూరి

**టిమీడియా, ఫిబ్రవరి16,ధర్మపురి:**



ధర్మపురి మున్సిపల్ కార్యాలయంలో నూతన పాలకవర్గం సోమవారం కొలువుదీరింది. ఛైర్మెన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారశీ కార్యక్రమం అట్టహాసంగా కొనసాగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరయ్యారు. మున్సిపల్ ఛైర్మెన్ గా వేముల నాగలక్ష్మి ,వైస్ చైర్మన్ గా ఇందారపు రామన్న లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ధర్మపురి పట్టణ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ విజయపట్టం కట్టిన ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోవాలనీ ఈ సందర్భంగా ఎన్నికైన నూతన పాలక వర్గానికి మంత్రి అడ్లూరి సూచించారు.

# నల్గొండ తొలి మేయర్‌గా బుర్రి చైతన్య

**టిమీడియా, ఫిబ్రవరి16,హైదరాబాద్:**



నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గా కాంగ్రెస్ అభ్యర్థి బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కొత్తగా ఎన్నికైన కార్పొరేటర్ పి. స్వాతి చైతన్య పేరును ప్రతిపాదించగా, మరో కార్పొరేటర్ ఎ. సుభాష్ మద్దతు ఇచ్చారు. పోటీలో ఎవరూ లేకపోవడంతో, నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా చైతన్య ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల ప్రత్యేక అధికారి పి. శ్రావణ్ కుమార్ ప్రకటించారు. భువనగిరి మునిసిపాలిటీ చైర్‌పర్సన్‌గా టి శ్రీవాణి, మోత్కూరు మునిసిపాలిటీ చైర్‌పర్సన్‌గా జి స్వప్న, అలేరు మునిసిపాలిటీ చైర్‌పర్సన్‌గా బి. బాలమణి ఎన్నికయ్యారు. ఆమె ప్రభుత్వ విప్ బీర్ల ఇల్లయ్య బంధువైన విషయం తెలిసిందే. కాంగ్రెస్ కార్పొరేటర్ల మధ్య అంతర్గత విభేదాలు బయటపడటంతో సోమవారం చౌటుప్పల్ మున్సిపల్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత నెలకొంది. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డికివ్యతిరేకంగా ఒక వర్గం కార్పొరేటర్లు నిరసన తెలిపి నినాదాలు చేశారు. 13వ వార్డు నుంచి గెలిచిన బి. వాణి విప్లవ్‌కు చైర్‌పర్సన్ పదవి ఇవ్వాలని కార్పొరేటర్లు డిమాండ్ చేశారు. మునుగోడు ఎమ్మెల్యే , అతని అనుచరులు చైర్‌పర్సన్ పదవి ఇస్తామని హామీ ఇచ్చి వాణి విప్లవ్‌ను మోసం చేశారని కార్పొరేటర్లు ఆరోపించారు.

# పాలమూరు కార్పొరేషన్ ఎన్నిక పూర్తి

- మేయర్ మమత, డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి

**టిమీడియా, ఫిబ్రవరి16, మహబూబ్ నగర్:**



పాలమూరు కార్పొరేషన్ ఎన్నిక తీవ్ర ఉత్కంఠ మధ్యలో మేయర్ గా గుమ్మల్ మమత ఎన్నిక కాగా, డిప్యూటీ మేయర్ గా మారేపల్లి సురేందర్ రెడ్డి ను పాలకవర్గం కార్పొరేటర్లు ఎన్నుకున్నారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం నందు ఎన్నిక ప్రక్రియ పూర్తి కావడంతో కార్పొరేటర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అధికారులు సన్నదమవుతుంద్రు. ఈ కార్యక్రమంలో ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, తదితర ప్రముఖులు ఉన్నారు.

# కౌన్సిలర్ల ప్రమాణస్వీకారం వాయిదా

**టిమీడియా, ఫిబ్రవరి16, క్యాతన్‌పల్లి:**




రాష్ట్రంలో ఉద్రిక్త పరిస్థితుల మధ్య మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎన్నికల కొనసాగుతున్నది. కాగా, మంచిర్యాల జిల్లా క్యాతంపల్లి మున్సిపల్ చైర్మన్ ఎన్నిక వాయిదా పడింది. గడువు సమయానికి కౌన్సిలర్లు రాలేదని అధికారులు రేపటికి వాయిదా వేశారు. అయితే క్యాతన్‌పల్లిమున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎన్నికల వాయిదాకు మంత్రి వివేక్ కుట్రలకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు.ఈ నేపథ్యంలో క్యాతంపల్లి మున్సిపల్ కార్యాలయానికి డిసిసి అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి చేరుకోవడంతో బీఆర్ఎస్ కౌన్సిలర్లు మున్సిపల్ కార్యాలయంలో ఆందోళనకు దిగారు. మంత్రి వివేక్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సుల్తానాబాద్ చైర్మన్ ఎన్నిక వాయిదా

- ఎన్నికైన సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం

**టిమీడియా, ఫిబ్రవరి16, సుల్తానాబాద్:**



పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మున్సిపల్ ఎన్నికైన సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం, చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక సోమవారం జరగవలసి ఉండగా కోరం లేక వాయిదా పడింది. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఉదయం 10.30 గంటలకు మున్సిపల్ కార్యాలయనికి చేరుకోవాల్సినకౌన్సిలర్లు, మధ్యాహ్నం ఒకటిన్నర వరకు ఎవరు రాకపోవడంతో ప్రమాణ స్వీకారం మంగళవారానికి వాయిదా వేస్తున్నట్లు సుల్తానాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల అధికారి వీర బుచ్చయ్య తెలిపారు. ఎన్నికల అధికారి వెంట మున్సిపల్ కమిషనర్ రమేష్, ఏఆర్ఓ పెద్దపల్లి లచ్చన్న , టిఓ టి రాజేందర్ పలువురు ఉన్నారు.

# తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ ఎన్నికల్లో భాగంగా లాఠీ చార్జి

**టిమీడియా, ఫిబ్రవరి16,తూప్రాన్:**



తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ ఎన్నికలలో కౌన్సిలర్లు మున్సిపల్ కార్యాలయానికి వచ్చిన అనంతరం కాంగ్రెస్ శ్రేణులు భారీగా మోహరించి జై కాంగ్రెస్ జై కాంగ్రెస్ అని నినాదాలు చేయడం జరిగింది. ఇందులో భాగంగా డీఎస్పీ ఆధ్వర్యంలో సీఆర్పిఎఫ్ పోలీసులు లాఠీచార్జి చేయడం జరిగింది. ముందుగా కాంగ్రెస్, బీజేపీ మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థులు లోపలికి ప్రమాణం స్వీకారం చేయడం జరిగింది. ఇదే కోణంలో బీఆర్ఎస్ మెజారిటీ అభ్యర్థులు చేరుకోగానే కాంగ్రెస్ శ్రేణులు మోహరించి జై కాంగ్రెస్ జై కాంగ్రెస్ అని అలజడి సృష్టించడంతో పోలీసులు లాఠీచార్జి చేయడం జరిగింది.

# చైర్మన్ వైస్ చైర్మన్ ప్రమాణ స్వీకారం

**టీ మీడియా, ఫిబ్రవరి 16 ,పెబ్బేరు :**



సోమవారం పెబ్బేరు మున్సిపాలిటీ చైర్మన్ వైస్ చైర్మన్ పదవినీ కాంగ్రెస్ పార్టీ వరించింది సోమవారం ఉదయం 11గంటలకు పెబ్బేరు మున్సిపాలిటీ లో చైర్మన్ గా అక్కి శ్రీనివాస్ గౌడ్ వైస్ చైర్మన్ గా సుమిత్రా ఎల్లరెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వనపర్తి శాసనసభ్యులు తూడి మెగారెడ్డి కొత్త కాపు శివ సేనా రెడ్డి మల్లు రవి కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లెల చిన్నారెడ్డి హాజరు అయ్యారు చైర్మన్ వైస్ చైర్మన్ లకు ఆశీస్సులు ఉంటాయని మార్గదర్శకాలు చేశారు ప్రజలు నమ్మకాన్ని వమ్ము చేయరాదని ప్రజల సేవకుపాటు పడాలని సమర్థవంతంగా కార్యక్రమం నిర్వహించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొనడం జరిగింది.

# దాడులు, ఉద్రిక్తతలు, బలప్రదర్శనలు

- 11 మున్సిపాలిటీల్లో ఛైర్మన్ ఎన్నిక వాయిదా

**టిమీడియా, ఫిబ్రవరి16, హైదరాబాద్ బ్యూరో:** రాష్ట్రంలో మున్సిపాలిటీ ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్లు ఎంపిక ఇంకా పూర్తి కాలేదు. వివిధ కారణాలతో 11 మున్సిపాలిటీల్లో ఛైర్మన్ల ఎన్నిక వాయిదా పడింది. ఇల్లందు, సుల్తానాబాద్, ఇబ్రహీంపట్నం, కాగజ్‌నగర్, క్యాతనపల్లి, ఖానాపూర్, జహీరాబాద్, ఇంద్రేశం, డోర్నకల్, జనగామ, తొర్రూరులో ఎన్నికలు వాయిదా వేసినట్లు అధికారులు ప్రకటించారు. జనగామలో ఉదయం నుంచే హై డ్రామా కొనసాగింది. ఛైర్మన్, వైస్? ఛైర్మన్ ఎన్నిక నేపథ్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. తన మద్దతున్న 15 మంది కౌన్సిలర్లతో బస్సులో వస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని పోలీసులు అడ్డుకున్నారు. బస్సును ఆపిన డీసీపీ రాజా మహేంద్ర 28వ వార్డులో గెలిచిన అభ్యర్థిని కిడ్నాప్ చేశారని బంధువులు ఇచ్చిన



పిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ నమోదు అయ్యిందని ఆమెను విడిచి వెళ్లాలని సూచించారు. దీనికి ఎమ్మెల్యే అందుకు ససేమిరా అనడంతో వాగ్వాదం చోటు చేసుకుంది. అక్కడే ఉన్న బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ఆందోళనకు దిగడంతో పోలీసులు లాఠీఛార్జీ చేసి చెదరగొట్టారు. తీవ్ర వాగ్వాదం అనంతరం పోలీసులు బీఆర్?ఎస్ కౌన్సిలర్లను లోనికి అనుమతి ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ మద్దతుగా ఉన్న 15 మంది కౌన్సిలర్లు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డితో పాటు లోనికి వెళ్లారు. సభ్యుల ప్రమాణ స్వీకారం అనంతరం ఛైర్మన్ ఎన్నికకు ఇరు వర్గాలు అభ్యర్థులను ప్రతిపాదించారు. ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులను ఎమ్మెల్యే పల్లా ప్రలోభాలకు, భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, కేసు కూడా నమోదైందని దానిపై విచారణ జరిగిన తర్వాతే ఎన్నిక నిర్వహించాలని అప్పటి వరకు వాయిదా వేయాలని ఎంపీ చామల ఎన్నికల మున్సిపల్ కమిషనర్?ను కోరారు. దీనికి మద్దతుగా కాంగ్రెస్ కౌన్సిలర్లు పోడియం ముందు బైఠాయించి ఎన్నిక వాయిదా వేయాలని పట్టు పట్టారు. ఎన్నిసార్లు చెప్పినా వినక పోవడంతో కమిషనర్ ఎన్నికను రేపటికి వాయిదా వేశారు. దీనికి నిరసనగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, తన మద్దతు కౌన్సిలర్లతో కలిసి మున్సిపల్ కార్యాలయం గేట్ వద్ద నిరసన చేశారు.

**పలు మున్సిపాలిటీలో వాయిదా పడిన ఎన్నికలు**

ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఛైర్మన్, వైస్‌ఛైర్మన్ ఎన్నిక రేపటికి వాయిదా పడింది. ఎన్నిక సమయంలో సమావేశంలో గందరగోళం నెలకొనడంతో వాయిదా వేశారు. కార్యాలయం వెనక నుంచి రాళ్ల దాడి జరిగింది. ఇదే సమయంలో బీఆర్ఎస్? శ్రేణులు పెద్ద ఎత్తున పురపాలక కార్యాలయం వద్దకు చేరుకుని ఆందోళన చేపట్టారు. దీంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. అప్రమత్తమైన పోలీసులు బీఆర్ఎస్?, కాంగ్రెస్ శ్రేణులను అడ్డుకున్నారు. మరోవైపు కోరం లేకపోవడంతో డోర్నకల్ మున్సిపల్ ఛైర్మన్?, వైస్?ఛైర్మన్? ఎన్నిక వాయిదా పడింది. ఇల్లందులోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఈ కార్యక్రమానికి 21 మంది సభ్యులు హాజరుకాకపోవడంతో వాయిదా పడింది. కోరం లేకపోవడంతో సంగారెడ్డి జిల్లా ఇంద్రేశం మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికను కూడా అధికారులు రేపటికి వాయిదా వేశారు.



## తూప్రాన్ మున్సిపల్ ఛైర్మన్‌గా బొంది రజిని ఎన్నిక

**టిమీడియా, ఫిబ్రవరి16,తూప్రాన్ :** తూప్రాన్ మున్సిపల్కా ర్యాలయంలో ఛైర్మన్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం మున్సిపల్ మెజారిటీ కౌన్సిలర్లు ఉన్న నేపథ్యంలో బిఆర్ఎస్ 1వ వార్డు అభ్యర్థి బొంది రజిని రవీందర్ గౌడ్ ఆర్డిఓ మహిపాల్ ఆర్థరైజ్డ్ స్పెషల్ ఆఫీసర్ ఫ్రమ్ డిస్టిక్ కలెక్టర్ ఆధ్వర్యంలో ఎన్నికయ్యారు. వైస్ ఛైర్మన్ గా కొక్కొండ సమత కాశిరెడ్డి అధికారికంగా ఎన్నికయ్యారు.



## భివాడి కెమికల్ ఫ్యాక్టరీలో భారీ పేలుడు..

### ఏడుగురు సజీవదహనం

**టిమీడియా, ఫిబ్రవరి16, తిజారా:** రాజస్థాన్‌లో ఘోర విషాదం చోటుచేసుకుంది. భివాడి కెమికల్ ఫ్యాక్టరీలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘోర ప్రమాదంలో ఏడుగురు కార్మికులు సజీవ దహనం కాగా.. మరో 10 మందికి పైగా చిక్కుకున్నట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపు చేస్న?న్నారు. భివాడిలోని ఖైర్తల్-తిజారాలోని ఖుష్ఖేడ కరౌలి పారిశ్రామిక ప్రాంతంలోని ఒక రసాయన కర్మాగారంలో సోమవారం ఉదయం ఈ పేలుడు సంభవించింది. పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. ప్రమాదం జరిగిన సమయంలో ఫ్యాక్టరీలో దాదాపు 20-25 మంది కార్మికులు పనిచేస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం సహాయ చర్యలు కొనసాగుతున్నాయి.

# దేశవ్యాప్తంగా సీసీటీవీలు ఏర్పాటు

- రాష్ట్రాలను కలుపుతూ భారీ నెట్‌వర్క్
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా

**టీ మీడియా ఫిబ్రవరి 16 ,న్యూఢిల్లీ :** డ్రగ్స్ రవాణాను అడ్డుకునేందుకు దేశవ్యాప్తంగా పటిష్ఠమైన 'సీసీటీవీ కెమెరాల నెట్‌వర్క్'ను ఏర్పాటు చేయబోతున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా కీలక ప్రకటన చేశారు. అంతేకాకుండా, దశాబ్దాలుగా దేశాన్ని భయపెడుతున్న నక్సలిజం సమస్యకు ఈ ఏడాది మార్చి 31 నాటికి శాశ్వతంగా చరమగీతం పాడబోతున్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు భారతదేశ అంతర్గత భద్రతను మరింత పటిష్ఠం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. దేశ యువతను పట్టిపీడిస్తున్న మాదక ద్రవ్యాల మహమ్మారిని సమూలంగా అంతం చేసేందుకు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఒక భారీ ప్రణాళికను సిద్ధం చేసింది. దిల్లీ పోలీసుల 79వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో అమిత్ షా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన భవిష్యత్ కార్యాచరణను వివరించారు. "రాబోయే కొద్ది నెలల్లోనే కొత్త 'జాతీయ భద్రతా నిర్మాణాన్ని' ఏర్పాటు చేస్తాం. దీని ప్రధాన లక్ష్యం మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అడ్డుకోవడమే. ఇందుకోసం దేశంలోని అన్ని రాష్ట్రాలను కలుపుతూ ఒక భారీ సీసీటీవీ నెట్‌వర్క్‌ను సృష్టిస్తాం. వీటిని పర్యవేక్షించడానికి 'ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్స్' ఏర్పాటు చేస్తాం. ఈ నిఘా వ్యవస్థకు చట్టపరమైన రక్షణ కూడా కల్పిస్తాం. దీనివల్ల డ్రగ్స్ నేరాలను రియల్ టైమ్‌లో పసిగట్టడం సులభమవుతుంది" అని షా అన్నారు.

**సరిహద్దుల్లో కట్టుదిట్టమైన భద్రత**

కేవలం అంతర్గత భద్రతే కాదు, సరిహద్దుల రక్షణపైనా కేంద్రం ప్రత్యేక దృష్టి సారించిందని షా తెలిపారు. "దేశంలోని ప్రతి భూ సరిహద్దులో భద్రతా ఏర్పాట్లను ఆధునీకరిస్తాం. నిఘా వ్యవస్థలను అప్‌గ్రేడ్ చేస్తాం. ఫెన్సింగ్ (కంచె), ఇతర మౌలిక సదుపాయాలను బలపరుస్తాం. చొరబాట్లను అడ్డుకునేందుకు సరిహద్దు భద్రతా దళాల మధ్య సమన్వయం పెంచుతాం. అక్రమ ప్రవేశాలకు ఇక ఆస్కారం ఉండదు" అని తెలిపారు. అమిత్ షా తన ప్రసంగంలో మావోయిస్టుల ఏరివేతపై స్పష్టమైన డెడ్‌లైన్ విధించారు. "నక్సలిజం ఒకప్పుడు దేశంలోని 11 రాష్ట్రాలకు విస్తరించి పెద్ద సవాలుగా ఉండేది. కానీ ఇప్పుడు ఆ సమస్య దాదాపుగా కొలిక్కి వచ్చింది. ప్రభావిత ప్రాంతాలను మావోయిస్టుల చెర నుంచి విడిపించడానికి మనం చాలా దగ్గరగా ఉన్నాం. మార్చి 31, 2026 నాటికి దేశం నుంచి మావోయిస్టు హింసను పూర్తిగా తుడిచిపెట్టేస్తాం. ఇది మన భద్రతా దళాలకు దక్కే అతిపెద్ద విజయం." అని అన్నారు.

**ఈశాన్యంలో శాంతి పవనాలు**

ఈశాన్య రాష్ట్రాల్లో వచ్చిన మార్పులను కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రస్తావించారు. "అక్కడ 10,000 మందికి పైగా యువకులు ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలిశారు. 20కి పైగా శాంతి ఒప్పందాల ద్వారా ఆ ప్రాంతంలో ప్రశాంతత నెలకొల్పగలిగాం" అని అన్నారు. బ్రిటీష్ కాలం నాటి చట్టాల స్థానంలో తెచ్చిన మూడు కొత్త క్రిమినల్ చట్టాల గురించి కూడా షా మాట్లాడారు. "రాబోయే కాలంలో ఈ చట్టాలను సంపూర్ణంగా, సమర్థవంతంగా అమలు చేయడంపైనే హోం శాఖ దృష్టి సారిస్తుంది. పోలీసులకు, దర్యాప్తు సంస్థలకు దీనిపై పూర్తి స్థాయి శిక్షణ ఇస్తున్నాం. వారికి కావాల్సిన పరికరాలను సమకూరుస్తున్నాం" అని చెప్పారు.



**దిల్లీ పోలీసులకు ప్రశంసలు**

దేశ రాజధాని రక్షణలో దిల్లీ పోలీసులు చూపుతున్న తెగువను మంత్రి అమిత్ షా కొనియాడారు. "పార్లమెంట్ దాడి కేసు అయినా, ఎర్రకోట సమీపంలో బాంబు పేలుడు అయినా, దిల్లీ పోలీసులు సమర్థవంతంగా పనిచేశారు. క్లిష్టమైన కేసులను ఛేదించడంలో వారి నైపుణ్యం అద్భుతం. దేశ రక్షణలో వారు చేస్తున్న కృషి వెలకట్టలేనిది. 2029 నాటికి దేశం ఎదుర్కొంటున్న అన్ని భద్రతా సవాళ్లను సమన్వయంతో, నిరంతర కృషితో అధిగమిస్తాం" అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు.




## కామారెడ్డి లో ఫిబ్రవరి 17న జాబ్ మేళా

**టిమీడియా, ఫిబ్రవరి16, కామారెడ్డి :** కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఈ నెల 17న జాబ్? మేళా నిర్వహిస్తున్నట్లు కాలేజీ ప్రిన్సిపాల్? వి.విజయ్?కుమార్? తెలిపారు. టీఎస్?కేసీ ఆధ్వర్యంలో మ్యాజిక్? బస్? ఇండియా ఫౌండేషన్? సహకారంతో కాలిబ్యార్?, జస్ట్ డయల్, డీబీఎస్? బ్యాంక్?, జీయో, డిజిటల్?, ముత్తుట్? ఫైనాన్స్? , మెడ్?ప్లస్??లో ఉద్యోగాల కోసం ఈ మేళా నిర్వహిస్తున్నామన్నారు. ఏదైనా ఇంటర్?, డిగ్రీ, బీటెక్?, బీఫార్మసీ,. పీజీలో 50 శాతం మార్కులతో పాస్? అయి, 30 ఏండ్ల లోపు వయస్సు ఉన్న వారు అర్హులని తెలిపారు. ఈ నెల 17న ఉదయం 10.30 గంటల లోపు అభ్యర్థులు బయోడెటా, సర్టిఫికేట్లతో కాలేజీకి రావాలన్నారు.

# కాంగ్రెస్ ఎంపీకి ప్రివిలేజ్ నోటీసు జారీ

**టిమీడియా, ఫిబ్రవరి16, న్యూఢిల్లీ:** రాజ్యసభ ఎంపీ, కాంగ్రెస్ నాయకురాలు రేణుకా చౌదరికి తన కారులో పార్లమెంటు కాంప్లెక్స్‌లోకి ఒక వీధి వ్యక్తిని తీసుకొచ్చినందుకు, ఎంపీలపై అవమానకరమైన వ్యాఖ్యలు చేసినందుకు హక్కుల ఉల్లంఘన కింద నోటీసు అందుకున్నారు. రాజ్యసభ ప్రివిలేజెస్ కమిటీ చౌదరిపై వచ్చిన ఫిర్యాదును స్వీకరించి, ఫిబ్రవరి 23 లోగా ఆరోపణలకు స్పందించాలని ఆమెను కోరినట్లు వర్గాలు తెలిపాయి. డిసెంబర్ 1న శీతాకాల సమావేశాల సందర్భంగా రేణుకా చౌదరి తన కారులో రక్షించబడిన ఒక వీధి కుక్కను పార్లమెంటుకు తీసుకువచ్చారు. కొంతమంది సభ్యులు అభ్యంతరం చెప్పినప్పుడు, "లోపల కూర్చున్నవారు కరుస్తారు, కుక్కలు కరువవు" అని ఆమె చెప్పినట్లు ఆరోపణలున్నాయి. బీజేపీ ఎంపీలు బ్రిజ్ లాల్, ఇందు బాల గోస్వామి చౌదరిపై హక్కుల ఉల్లంఘన నోటీసును సమర్పించారని,



దానిని రాజ్యసభ ఛైర్మన్ ప్రివిలేజెస్ కమిటీకి పంపారని ఆ వర్గాలు తెలిపాయి. గత వారం జరిగిన సమావేశంలో కమిటీ ఈ విషయాన్ని పరిశీలించి, ఈ విషయంపై ఆమె లిఖితపూర్వక వ్యాఖ్యలను కోరాలని నిర్ణయించింది. పార్లమెంటు సభ్యులపై ధిక్కారపూరితమైన, పరువు నష్టం కలిగించే ప్రకటనలు చేశారనే ఆరోపణలతో ఇద్దరు బీజేపీ ఎంపీలు చౌదరిపై కౌన్సిల్ ఆఫ్ స్టేట్స్‌లో విధాన, వ్యాపార ప్రవర్తన నియమావళిలోని 188వ నిబంధన కింద ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుదారు ఎంపీలు తమ నోటీసులో, చౌదరి "కరిచే వారు పార్లమెంటు లోపల కూర్చున్నారు" అని పేర్కొన్నారని, ఇది పార్లమెంటు ఉభయ సభల ఎన్నికైన ప్రతినిధులు, ఎంపీల గౌరవాన్ని కించపరుస్తుందని వారు పేర్కొన్నారు.

## ఛైర్మన్‌గా వేముల నాగలక్ష్మి

### వైస్ ఛైర్మన్‌గా ఇందారపు రామయ్య ఏకగ్రీవం



**టి మీడియాఫిబ్రవరి 16: ధర్మపురి:** మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించిందికాంగ్రెస్ మున్సిపల్ పీఠాన్నికూడాదక్కించుకుంది. సోమవారం జరిగిన ఎన్నికల ప్రక్రియలో ఛైర్మన్‌గా వేముల నాగలక్ష్మి రాజేష్, వైస్ ఛైర్మన్‌గా ఇందారపు రామయ్య వార్డు సభ్యులందరి మద్దతుతో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మున్సిపల్ కార్యాలయంలో ఆర్డీఓ మధుసూదన్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ ఎన్నిక నిర్వహించారు. చైర్మన్ అభ్యర్థిగావేములనాగలక్ష్మి రాజేష్,వైస్ ఛైర్మన్‌గా ఇందారపు రామయ్య ఎన్నికయ్యారు. వార్డ్ సభ్యులందరూ ఏకగ్రీవంగా మద్దతు తెలపడంతో వీరి ఎన్నిక ఖరారైనట్లు ఆర్డీఓ ప్రకటించారు. పార్టీ ఆదేశాలను ధిక్కరిస్తే సభ్యత్వం కోల్పోతారని సభ్యులకు ముందుగానే విప్ జారీ చేయడం గమనార్హం. మున్సిపల్ ఎన్నికల ఫలితాల తర్వాత ఛైర్మన్ రేసులో వేముల నాగలక్ష్మితో పాటు సంఘన భట్ల సంతోషి దినేష్ పేర్లు వినిపించడంతో కొంత ఉత్కంఠ నెలకొంది. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సమక్షంలో జరిగిన చర్చల అనంతరం సందిగ్ధానికి తెరపడింది. మంత్రి స్వయంగా హాజరైసభ్యులందరినీ ఏకతాటిపైకి తీసుకురావడంతో ఎన్నిక ఏకగ్రీవంగా ముగిసింది.



## ఒకే కారులో బీఆర్ఎస్ ఎమ్మెల్యే, బీజేపీ ఎంపీ.

**టిమీడియా, ఫిబ్రవరి16, ఇస్నాపూర్ :** మున్సిపల్ ఛైర్మెన్ ఎన్నిక సందర్భంగా ఆసక్తికర సీన్ చోటు చేసుకుంది. ఎక్స్ అఫిషియో ఓటు వేయడం కోసం బీఆర్ఎస్ ఎమ్మెల్యే, బీజేపీ ఎంపీ రఘునందన్ రావులు ఒకే కారులో కలిసి మున్సిపల్ ఆఫీసు దగ్గరికి చేరుకున్నారు. ప్రస్తుతం బీఆర్ఎస్ బలం 14గా ఉండగా.. ఎక్స్ అఫిషియో ఓట్లతో ఇస్నాపూర్ పీఠం బీఆర్ఎస్ కైవసం చేసుకునే అవకాశం కనిపిస్తోంది. ఇదిలా ఉండగా... బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలుపొందిన 1వ వార్డు కౌన్సిలర్ మమత కాంగ్రెస్ క్యాంప్ లో చేరారు. కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన 8వ వార్డు కౌన్సిలర్ మాధవి నరేందర్ రెడ్డి బీఆర్ఎస్ లో చేరారు. ముగ్గురు ఇండిపెండెంట్లు కాంగ్రెస్ లో చేరగా.. మరో ఇండిపెండెట్ బీఆర్ఎస్ లో చేరారు. ప్రస్తుతం బీఆర్ఎస్ బలం 14గా ఉండగా.. కాంగ్రెస్ బలం 12కి చేరింది. ఎక్స్ అఫిషియో ఓట్లతో ఇస్నాపూర్ పీఠం బీఆర్ఎస్ దక్కించుకునే ఛాన్స్ కనిపిస్తోంది.

# వాహనంపై పడిన భారీ స్తంభం..

### -సమాజ్‌వాదీ పార్టీ నేత మృతి

**టిమీడియా, ఫిబ్రవరి16, ప్రతాప్‌గఢ్:** ఉత్తరప్రదేశ్‌లోని ప్రతాప్‌గఢ్‌లో కదులుతున్న కారుపై హైమాస్ట్ లైట్ స్తంభం కూలిపోవడంతో యూపీకి చెందిన స్థానిక సమాజ్‌వాదీ పార్టీ నాయకుడు మరణించాడు. రద్దీగా ఉండే మార్కెట్ ప్రాంతంలో హైమాస్ట్ స్తంభాన్ని ఏర్పాటు చేస్తున్నప్పుడు లాల్ బహదూర్ యాదవ్ ఇంధన పంపు ద్వారా డ్రైవింగ్ చేస్తున్నట్లు సీసీటీవీ దృశ్యాలు చూపించాయి. 48 ఏళ్ల పీడబ్ల్యూడీ కాంట్రాక్టర్ వ్యక్తిగత పని కోసం బాబుగంజ్ నుండి ప్రతాప్‌గఢ్ నగరం వైపు క్రెటాలో ప్రయాణిస్తుండగా, అతని ఇంటి నుండి కేవలం 500 మీటర్ల దూరంలో ఈ ప్రమాదం జరిగింది. పెట్రోల్ పంపు ముందు క్రేన్ సహాయంతో భారత్ పెట్రోలియం దాదాపు 65 అడుగుల ఎత్తైన హై మాస్ట్ స్తంభాన్ని నిర్మిస్తున్నట్లు మీడియా నివేదికలు వెల్లడించాయి. ఆ స్తంభం దాదాపు 40






క్వింటాళ్ల బరువు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ముఖ్యంగా డ్రైవర్ వైపు ఉన్న ముందు విండ్ షీల్డ్ ఈ ఢీకొనడంతో పూర్తిగా దెబ్బతింది. ఇన్‌స్టాలేషన్ సమయంలో, క్రేన్ పట్టీ అకస్మాత్తుగా తెగిపోయింది. దీని వలన బరువైన నిర్మాణం నేరుగా యాదవ్ వాహనంపై పడింది. స్థానికులు సంఘటనా స్థలానికి చేరుకుని, కారు తలుపు పగలగొట్టి అతన్ని బయటకు తీశారు. అతన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తీసుకెళ్లారు. అక్కడ వైద్యులు అతను చనిపోయినట్లు ప్రకటించారు. ఈ సంఘటన తర్వాత, యాదవ్ బంధువులు, మద్దతుదారులు పెట్రోల్ పంపు నిర్వహణపై నిరసన వ్యక్తం చేశారు. స్తంభాన్ని నిర్మించడంలో వారు నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు. ఈ విషయాన్ని నమోదు చేశామని, భద్రతా ఏర్పాట్లు, నిర్లక్ష్యాన్ని పరిశీలించడానికి విచారణ జరుగుతోందని పోలీసులు తెలిపారు.

## తొర్రూరు మున్సిపాలిటీ వద్ద తీవ్ర ఉద్రిక్తత




**టిమీడియా, ఫిబ్రవరి16, తొర్రూరు :** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మున్సిపాలిటీలో సోమవారం మధ్యాహ్నం చైర్‌పర్సన్ ఎన్నిక ప్రక్రియ ప్రారంభానికి ముందు కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య ఘర్షణ జరగడంతో ఉద్రిక్తత నెలకొంది. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును పోలీసులు అనుమతించకపోవడంతో గొడవ జరిగింది. దీంతో పార్టీ అనుచరులు కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆయన బీఆర్ఎస్ కౌన్సిలర్లతో కలిసి ఒక ప్రైవేట్ టూరిస్ట్ బస్సులో మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు. దీనికి ప్రతిస్పందనగా, కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్, దయాకర్ రావుకు వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో ఘర్షణకు దారితీసింది. పోట్లాడుకుంటున్న రెండు గ్రూపులను ఒప్పించడానికి పోలీసులు ప్రయత్నించినప్పటికీ, వారు వెనక్కి తగ్గకుండా నినాదాలు చేస్తూనే ఉన్నారు. పరిస్థితి అదుపు తప్పుతుందని గ్రహించిన పోలీసులు దయాకర్ రావును ఆ ప్రాంగణం నుండి బయటకు పంపించారు. ఎర్రబెల్లి పీఏపై కాంగ్రెస్ నేతలు దాడి చేయడంతో ఉద్రిక్తత మరింత పెరిగింది. తొర్రూరు మున్సిపాలిటీ వద్ద పోటాపోటీగా నినాదాలు చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు అదనపు పోలీసు బలగాలను మోహరించారు. తొర్రూరు మున్సిపాలిటీ కార్యాలయం వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. సోమవారం నాడు చైర్మన్, వైస్ చైర్మన్ ఎంపిక నేపథ్యంలో దాదాపు 100 మంది పోలీసులను మోహరించారు. మున్సిపల్ కార్యాలయానికి 200 మీటర్ల చుట్టూ అధికారులు 144 సెక్షన్ అమలు చేశారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో మొత్తం 16 వార్డుల్లో బీఆర్ఎస్ 9కాంగ్రెస్ 7 చోట్ల గెలిచింది.

టీ-మీడియా పత్రిక న్యూస్ వెబ్‌సైట్ కోసం స్కాన్ చేయండి.. స్పాట్ న్యూస్ స్పీడ్‌గా తెలుసుకోండి
శనగపాటి మురళీకృష్ణ, ఇండిపెండెంట్ జర్నలిస్ట్
టీ-మీడియా (డిజిటల్) కుటుంబం
GSTIN:36FDKPS1308P1ZX
టి-మీడియా సామాజికం ... ప్రజల పక్షం...
Spot Speed NEWS T MEDIA epaper,www.tmedia.net.in YouTube facebook

మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను
కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.
అనుభవం ఉన్న వారికీ ప్రాధాన్యత, కొత్త వారికీ అవకాశం కలదు.
వివరాలకు కోసం : 8919710365, 7382990365, 8498972434 కాల్ / మెసెజ్ చేయండి.
GSTIN:36FDKPS1308P1ZX
టి-మీడియా సామాజికం ... ప్రజల పక్షం...
Spot Speed NEWS T MEDIA epaper,www.tmedia.net.in YouTube facebook

10వ వసంతంలోకి "టీ-మీడియా"
మరో ముందడుగు
టీ-మీడియా న్యూస్ ఛానల్ ప్రారంభం
10 ANNIVERSARY Celebration
దశాబ్ది ఉత్సవాలు - 2025 టీ మీడియా డిజిటల్ సామాజికం.. ప్రజల పక్షం... www.tmedia.net.in T MEDIA YouTube
ఆన్‌లైన్ లింక్ ద్వారా టీ-మీడియా కుటుంబంలో ఉచిత సభ్యత్వం